నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 21 జూన్ 2024 | www.navatelangana.com

ప్రోటోకాల్ అంశంలో ఇరు వర్గాల మధ్య భారీ ఘర్షణ



ఎంపీడీవో కార్యాలయం ప్రారంభోత్సవంలో ఒకరిపై మరొకరు ఆరోపణలు

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల పరిధిలో నూతనంగా నిర్మాణం చేసిన ఎంపీడీవో భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల నాయకుల మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలా ఫలకాలపై ప్రోటోకాల్ ప్రకారం పేర్లను ఏర్పాటు చేయలేదని కాంగ్రెస్ ఎంపీటీసీలు, ప్రోటోకాల్ ప్రకారమే పేర్లను ఏర్పాటు చేశామని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు ఘర్షణకు దిగారు. దీంతో ఒక్కసారిగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తలు ఒకరిపై మరొకరు భారీ ఎత్తున ఆరోపణలు చేసుకుంటూ తీవ్ర వాగ్వాదానికి దిగారు. అనంతరం పలువురు నాయకులు జోక్యం చేసుకొని ఇరు వర్గాలకు నచ్చజెప్పి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పట్లోళ్ల మంజుశ్రీ, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎంపీడీవో ఉమాదేవి ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి జెడ్పిటిసి కుమార్ గౌడ్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి పుట్ట నర్సింగరావు మద్ది ప్రతాపరెడ్డి ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు తాజా మాజీ సర్పంచ్లు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి

6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య



నవతెలంగాణ-పటాన్ చెరు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై వెంటనే దృష్టి పెట్టాలని, 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో సీపీఐ(ఎం) పార్టీ సభ్యులకు జరిగిన రాజకీయ శిక్షణ తరగతులలో కే రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలన్నింటిని పరిష్కరించాలన్నారు. ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సమస్యల పైన మంత్రులు, ప్రభుత్వం దృష్టి ఆరు గ్యారెంటీలలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. విత్తనాల సమస్య, రైతుబంధు, రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, ఇళ్ల స్థలాలు, అటవీ హక్కు చట్టం, ధాన్యం కొనుగోలు, గిట్టుబాటు ధర ,కనీస వేతనాలు, కాంట్రాక్టు వ్యవస్థ రద్దు, వర్షాభావ సమస్య తాగునీటి సమస్య డ్రైనేజీ సమస్యలు, విత్తనాల సమస్యలు, ఎరువుల సమస్యలు, ఇలా చాలా రకాల సమస్యలు ప్రజలను పీడిస్తున్నాయని ఆయన అన్నారు, కాంగ్రెస్ ను నమ్మి ప్రజలు ఓట్లు వేసి అధికారంలోకి తెచ్చారని అది మరిచిపోవద్దని హితావు పలికారు, ప్రజా సమస్యల ను అన్నిటినీ పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు, ప్రజా సమస్యల పైన నిరంతరం సిపిఎం పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, జయ కుమార్, పెంటయ్య, సురేందర్ రెడ్డి, రామకృష్ణ, ప్రసాద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్



నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్

నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం)) ఆధ్వర్యంలో సిద్దిపేట పాత బస్టాండ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ వల్ల అనేక మంది విద్యార్థులు నష్టపోయారన్నారు. బీజేపీ కూటమి పాలిత రాష్ట్రాలైన బీహార్, గుజరాత్, హర్యాన రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ లో అవినీతి జరిగిందని ప్రభుత్వాలు రుజువు చేశాయన్నారు. ఎందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఈ విషయం పట్ల నోరు మెదపకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ప్రశ్నించారు. అవకతవకలకు పాల్పడి, పేపర్ అమ్ముకున్న ఎన్టిఏ సంస్థ చైర్మన్, డైరెక్టర్ల పాత్రపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్.టి.ఎ ను రద్దుచేసి తిరిగి ఆయా రాష్ట్రాలు పరీక్ష నిర్వహించుకునే వెసలుబాటు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా విద్యార్థులను కదిలించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోపాల స్వామి, శశిధర్, ఎల్లయ్య, భాస్కర్, సత్తిరెడ్డి, అరుణ్ కుమార్, శారద, అమ్ముల బాలనరసయ్య వెంకట్ మావో, రవికుమార్, నవీన,కృష్ణారెడ్డి, నాగరాజు,శిరీష, శ్రీనివాస్,ప్రశాంత్,శోభ, కనకచారి,రవీంద్ర చారి, ఇస్తారి, కనకయ్య, రంజిత్ కుమార్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడితో కలిసి... భర్తను హత్య చేసిన భార్య..!

నిందితులను అరెస్టు చేసిన సీఐ శ్రీనివాస్



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కుచనపల్లి గ్రామంలో అర్ధరాత్రి ఒకరిని దారుణంగా గొడ్డలితో దాడి చేసి హత్య చేసిన సంఘటన వివాహేతర సంబంధానికి దారి తీసింది. వివాహేతర సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. గురువారం హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కుచనపల్లి గ్రామానికి చెందిన గీకురు ఎల్లవ్వ అక్కన్నపేట మండలానికి చెందిన మొహమ్మద్ రంజాన్‌తో అక్రమ సంబంధం పెట్టుకుంది. విషయం తెలిసిన భర్త నర్సయ్యా రెండు మూడుసార్లు అలాంటి సంబంధాలు కొనసాగించవద్దని భార్యను హెచ్చరించాడు. అయినా భార్య ప్రవర్తనలో మార్పు రాలేదు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం ప్రియుడితో కలిసి నర్సయ్యను గొడ్డలితో కొట్టి చంపారు. నరసయ్య భార్య తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు విచారించగా ప్రియుడితో కలిసి హత్య చేసింది తామేనని ఒప్పుకున్నట్లు తెలిపారు. నేరం ఒప్పుకున్నందున హత్యకు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనపరచుకొని ఇద్దరి నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైరాడా ఆధ్వర్యంలో ఎల్లమ్మ కుంట మరమ్మతులు

నవతెలంగాణ- మనోహరాబాద్

ఐటిసి, ఎమ్మెస్ ఎఫ్‌ల ఆర్థిక సహకారంతో మైరాడ స్వచ్ఛంద సంస్థ చెరువులు కుంటల మరమ్మతులు, చెరువుల కట్టల పునరుద్ధరణ, పూడికతీత తదితర కార్యక్రమాలను చేపడుతుంది. గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ కుంట, చెరువు పూడికతీత పనులను చేపట్టింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రూప గౌడ్. మైరాడ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఏపీవో రాజు, వెంకట్ రెడ్డి లతోపాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సారూ...
పస్తులుంటున్నం



- 8 నెళ్లుగా జీతాల్లేక తిప్పలు
- ఊరి చాకిరంతా మాతోనే చేయిస్తున్నరు
- స్కూల్స్‌లో స్కావెంజర్లు... వీఆర్ఎల్లేరు
- గరీబోళ్ల జీతాలాపితే బతికేదెట్ల
- జీతాల కోసం రోడ్డెక్కిన పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 1516 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిల్లో ఐదు వేల మంది పంచాయతీ కార్మికులున్నారు. రికార్డుల్లో నమోదు కాని కార్మికులు కూడా స్థానిక పంచాయతీల అవసరాల్ని బట్టి పనిచేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 647 గ్రామ పంచాయతీలున్నాయి. 2300 వరకు కార్మికులున్నారు. మెదక్ జిల్లాలో 469 పంచాయతీల్లో 1200 మంది. సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీల్లో 1500 మంది వరకు కార్మికులున్నారు. కార్మికుల శ్రమ ఫలితంగా ఉమ్మడి మెదక్ జిల్లాల్లో అనేక గ్రామ పంచాయతీలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో స్వచ్ఛ అవార్డులు పొందారు. స్వచ్ఛ పంచాయతీలుగా ఎంపిక కావడం వల్ల అదనపు నిధులు కూడా సమకూరాయి. పంచాయతీల్లో గతంలో వీఆర్ఎలు, వీఆర్ఓలు ఉండేది. పంచాయతీ కార్మికులు కేవలం గ్రామ పంచాయతీలకు సంబంధించిన పనుల్నే చేసేది. వీఆర్ఓలు పోయారు. తర్వాత వీఆర్ఎలను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా ఇతర శాఖలకు పంపారు. దీంతో గ్రామ పంచాయతీ పరిధిలో చావైనా పుట్టుకైనా ఏ ప్రభుత్వ పథకం, కార్యక్రమమైనా సరే మల్టీ పర్పస్ వర్కర్స్ పేరిట గ్రామ పంచాయతీ కార్మికులతోనే చేయిస్తున్నారు. పైగా ప్రభుత్వ స్కూల్స్‌లో స్కావెంజర్లను తీసేశారు. దీంతో పాఠశాలల పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా మొక్కల సంరక్షణ వంటి పనులన్నీ కూడా గ్రామప పంచాయతీ కార్మికులతోనే చేయిస్తున్నారు.

కార్మికుల జీతాల గురించి ఎవరికీ పట్టదు

మెదక్ జిల్లాలో తొమ్మిది నెళ్లగా జీతాలు రావట్లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోనూ ఆరేడు నెళ్లగా జీతాలివ్వడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీన్నే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిస్తుంది. పంచాయతీల్లో వెట్టి చేస్తూ గ్రామాల్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల అవసరాలు తీరుస్తూ సేవ చేస్తున్న కార్మికులకు మాత్రం ఆరేడు నెళ్లైనా జీతాలివ్వని దుస్థితి ఉంది. పాలక వర్గాలున్నప్పుడు కార్మికులు కష్టపడుతున్నారని చెప్పి వచ్చిన నిధుల్లోంచి జీతాలిచ్చేది. ప్రజలకు పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా విద్యుత్ ఇతర సేవలందించాల్సి వస్తుండడంతో కార్మికులకు జీతాలిచ్చేది. ప్రస్తుతం పంచాయతీల్లో పాలక వర్గాల్లేవు. ప్రత్యేక అధికారుల పాలన ఉంది. ఏవైన నిధులు వస్తే ప్రాధాన్యత కింద చేసే పనులకు తప్ప కార్మికుల జీతభత్యాలకు కేటాయించడంలేదు. గతంలో పాలక వర్గాలున్నందున కార్మికుల పక్షాన జీతాలివ్వాలని తీర్మానాలు చేసి కార్యదర్శి ద్వారా జీతాలు అందేలా చేసేది. ప్రస్తుతం కార్మికుల పక్షాన పట్టించుకునే వాళ్లు లేరు. ప్రత్యేక అధికారులు కేవలం కార్మికులతో పనులు చేయించడం తప్ప వారి ఆకలి బాధను తీర్చే నాధుడు లేరు.

ఊరి చాకిరంతా...

గ్రామ పంచాయతీల్లో ప్రతి పనీ కార్మికులే చేయాలి. పంచాయతీల్లో పారిశుద్ధ్యం చెత్తచెదారం ఎత్తడం, రోడ్లు, వీధులు ఊడ్చడం, మురుగు కాల్వలు శుభ్రం చేయడం, చెట్లు, ముళ్ల పొదలు తొలగించడం, రోడ్ల గుంతలు పూడ్చడం, మురికి నీళ్ల ఎత్తిపోయడం, దోమలు, ఈగల మందు కొట్టడం, ఇంటింటికీ నీటిని సరఫరా చేయడం, వీధి వీధిన లైట్లు వెలిగించడం, పండగలకు గుళ్ల, మసీదులు, చర్చీలను శుభ్రం చేయడం, వీఐపీల పర్యటనకు క్లీన్ చేయడం, వ్యాధులొస్తే ప్రజలకు సేవచేయడం ఇలా ఒక్కటేమిటీ ఊరి చాకిరంతా పంచాయతీ కార్మికులే చేయాలి. రాత్రివేళల్లో బోర్లు నడిపి ఓహెచ్ఆర్ ట్యాంకులు నింపి ఊరంతటికీ నల్లాలకు నీటిని సరఫరా చేయాలి. పెళ్లిళ్లు, శుభ కార్యాలకు శుభ్రం చేయడం, చెత్త ఎత్తడం చేయాలి. ఇంటి, ఆస్తి, నీటి పన్నులు వసూలు చేయాలి. ట్రాక్టర్ నడపాలి. కుక్కలు, జంతువుల కళేభరాలను ఎత్తేసి పూడ్చాలి. హరితహారం మొక్కల్ని రక్షించి పచ్చదనాన్ని పెంచాలి. ఉపాధి పనులు చేయించాలి. జనన, మరణ ధృవీకరణలు, రెవెన్యూ ఇతర శాఖలు, పథకాల పనులూ వీళ్లే చేయాలి. పోలియో, ఓటరు జాబితాలు, పోలింగ్, స్కూల్స్ శుభ్రం వంటి డ్యూటీ చేయాలి. చెర్వులు, కాల్వలు పనులు వీళ్లే చూడాలి.

> సీఎం
> రేవంత్‌రెడ్డి సారూ...
> మేం పస్తులుంటున్నం. ఎనిమిది నెళ్లుగా మాకు జీతాలిస్తలేరు. ఊరి చాకిరంతా మాతోనే చేయిస్తరు. స్కూల్స్‌లో స్కావెంజర్లు, ఊర్లో వీఆర్ఎల్లేరు. వాళ్ల పనంతా మా నెత్తిన్నే మోపింద్రు. ఉద్యోగులకు ఫస్ట్ తారీఖే జీతాలిస్తరు. మాబోటి గరీబోళ్లకు జీతాలియ్యరా..? మేం బతికేదెట్ల. కష్టాలు తీరుస్తమంటే నమ్మినం. అధికారంలోకి వచ్చి ఆర్నెళ్లైనా మాకు నెల జీతమైనా ఇయ్యకపోతిరి. ఇన్సురెన్స్ లేదు. జీతం పెంచలేదు. పీఎఫ్, ఈఎస్ఐ రావు. సబ్బులు, టవల్స్, నూనె ఇవ్వరు. పొద్దుమాపు వెట్టి చేయిస్తరు. మరి మా కడుపులు నిండేదెట్ల. కుటుంబాల్ని పోషించేదెలా..? కలెక్టర్లు, మంత్రులు పట్టించుకోంద్రి. జీతాలియ్యకపోతే పోరాటం తప్పదు' ఇదీ..!
> గ్రామ పంచాయతీ కార్మికుల ఆవేదన.

రోడ్డెక్కిన కార్మికులు

జీతాల్లేక పస్తులుండి పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు రోడ్డెక్కి పోరాడాల్సి వస్తుంది. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెళ్ల దాటినా జీపీ కార్మికులకు జీతాలివ్వడానికి బడ్జెట్ కేటాయించలేదు. ఎన్నికల విధుల్లోనూ జీపీ కార్మికులు కష్టపడి పనిచేశారు. కనీసం ఎన్నికల కమిషన్ ఇచ్చిన డబ్బులు కూడా ఇవ్వకుండా వెట్టి చేయించాలి. చట్ట ప్రకారం రావాల్సిన జీతాలు కూడా ఇవ్వకపోయే సరికి ఆందోళన బాట పట్టారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో పంచాయతీ కార్మికులు జీతాలివ్వాలని కలెక్టరేట్లు, ఎమ్మెల్యే కార్యాలయాల్ని ముట్టడించారు. వినతి పత్రాలిచ్చారు. కలెక్టర్లు జోక్యం చేసుకుని జీతాలివ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించేలా పోరాటం చేస్తామని సీఐటీయూ మూడు జిల్లాల కార్యదర్శులు గోపాలస్వామి, జి.సాయిలు, బసవరాజ్ తెలిపారు.

6 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

- పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి
- 26న కలెక్టర్ ఆఫీస్ ధర్నా జయప్రదం చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రామపంచాయతీ కార్మికుల 6 నెలల బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామంలో శుభ్రం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్, హరితహారం, పల్లె ప్రగతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనులు నిత్యం పనిచేస్తున్న వారికి రెగ్యులర్‌గా వేతనాలు అందకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఇస్తున్న అరకొర వేతనాలు కూడా ఆరు నెలల నుంచి బకాయిలు ఉంటే ఎలా జీవిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సర్క్యులర్ జారీ చేసినా నేటికీ అమలు కావడం లేదన్నారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ఐదు లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని కోరారు. కారోబార్ బిల్ కలెక్టర్లను, కార్యదర్శిగా గుర్తించాలని ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 26న జరిగే కలెక్టర్ ధర్నాలో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, దశరథ్, నాయకులు శంకర్, నగేష్, వెంకటయ్య, లక్ష్మి, అశోక్, రాములు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు..

నీట్ అవతవకలపై విచారణ జరిపించాలి

- సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణ చేయాలి
- ప్రధాని మోడీ స్పందించాలి
- బాధ్యులను కఠినంగా శిక్షించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన

నవ తెలంగాణ-సంగారెడ్డి

నీట్ ప్రవేశ పరీక్షలలో జరిగిన అవకతవకలపై సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక సుందరయ్య భవన్ నుంచి న్యూ బస్టాండ్ వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఈ అంశంలో ప్రధాని మోడీ స్పందించాలన్నారు. నష్టపోయిన విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ నాయకత్వంలో బీజేపీ/ఎన్డీయే పాలనలో ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలలో అవకతవకలు, లీకేజీలు సర్వసాధారణంగా మారిందన్నారు. విద్యార్థుల జీవితాలు గందరగోళం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్, గుజరాత్‌లలో ప్రశ్నాపత్రాలు లీకు చేశారనీ, పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని తెలిపారు. పరీక్షలు రాసిన 24లక్షల కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. వెంటనే న్యాయ విచారణకు ఆదేశించాలని, విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం, అతిమేల మానిక్, జి.సాయిలు, నాయకులు యాదగిరి, అశోక్, కృష్ణ,శివ కుమార్, సుధాకర్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తది తరులు పాల్గొన్నారు



ఎన్‌టిఏని తక్షణమే రద్దు చేయాలి

- వరుస పరీక్షల అవకతవకలపై ఎన్‌టీఏ అధికారులపై విచారణ జరపాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు కే రాజయ్య



నవ తెలంగాణ-పటాన్ చెరు

జాతీయ పరీక్షలను నిర్వహించడంలో ఎన్‌టిఏ, విద్యా శాఖలు అత్యంత బాధ్యతారాహితంగా వ్యవహరించిన నీట్ పరీక్షలను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలను వెంటనే రద్దు చేయాలంటూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ నీట్ పరీక్షలు అవకతవకలపై సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఎన్‌టిఏ ప్రారంభం నుంచి మొత్తం విద్యా వ్యవస్థను అపహాస్యం చేస్తుందని, దేశంలో పరీక్షల నిర్వహణలో పూర్తిగా అసమర్థంగా వ్యవహరిస్తుందని, నీట్ పేపర్ లీక్, సీయుఈ టి పరీక్షలో పొరపాట్లు ఇప్పుడు తాజాగా యూజీసీ, నీట్ 2024 పరీక్ష సమగ్రంగా నిర్వహించడంలో వైఫల్యం ఎన్‌టిఏ బాధ్యతరాహిత్యానికి, రాజీ ధోరణికి నిదర్శనమన్నారు. నిరంతరం విద్యారంగంలో విభేదాలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ కనీసం నివారించే చర్యలు తీసుకోవడంలో విఫలం చెందిందని ఆరోపించారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి బాధ్యతల నుంచి తప్పుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందని, విద్యారంగాన్ని, పరీక్షలను కేంద్రీకృతం చేసే ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌లను, సంస్థలను పెంచి,విద్యలో రంగంలో మతోన్మాదాన్ని పెంచే విధంగా జరుగుతున్న కుట్రను తిప్పికోట్టాలని, విద్యార్థులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేశ్వర్ రావు,మహిపాల్, వినోద్ పాల్గొన్నారు.

సావిత్రి బాయి కృషితోనే మహిళలకు విద్య

- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క



నవతెలంగాణ-చేర్యాల

అంటరానితనం, కుల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి మొట్టమొదటగా మహిళలకు విద్యను అభ్యసించిన ఘనత సావిత్రిబాయికే దక్కుతుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కమలాయపల్లి గ్రామంలో ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు ఫూలే,సావిత్రి బాయి పూలే విగ్రహాలను గురువారం మంత్రి సీతక్క ఆవిష్కరించారు. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిన బాబా సాహెబ్ అంబేద్కర్‌కు సైతం విద్యను అభ్యసించిన గురువులు జ్యోతిరావు, సావిత్రి బాయి పూలే అని గుర్తు చేశారు. మారుమూల పల్లెల్లో మహనీయుల చరిత్రను తెలియజేసేలా విగ్రహాలను ఏర్పాటు చేయడం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. నిజాం నవాబులకు, రజాకారులకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కలిగిన చేర్యాల ప్రాంతం గత పదేళ్లలో అభివృద్ధిలో వివక్షకు గురి కావడం బాధాకరమన్నారు. కమలాయపల్లి గ్రామంలో నెలకొన్న రోడ్లు, సాగునీరు, బస్సు సౌకర్యం వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల,పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి, మంచాల చిరంజీవులు, నిర్వాహకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ గ్యాస్ రిఫిల్లింగ్ కేంద్రాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

నలుగురు నిందితులతో పాటు, 840 సిలిండర్లు, 9 వాహనాలు స్వాధీనం
వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-పటాన్ చెరు

జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు గాను, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుంది. స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు రెండు చోట్ల దాడులు నిర్వహించారు. వీటి వివరాలను గురువారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ వెల్లడించారు. తిమ్మానగర్ రోడ్డు, పిట్లం గ్రామం, మండలంకు చెందిన బొక్క శ్రీనివాస్ మండలంలోని ఇస్నాపూర్ లో రోహన్ ట్రేడర్స్ నిర్వహిస్తున్నాడు. ప్రజలు గృహావసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ ను అక్రమంగా కొనుగోలు చేసి, తన రోహన్ ట్రేడర్స్ గోడౌన్ లో రహస్యంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లకు రిఫిల్లింగ్ చేసి అధిక ధరకు విక్రయించడం జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఉదయం 11 గంటల సమయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో రోహన్ ట్రేడర్స్ గోడౌన్ పై దాడులు నిర్వహించారు. గోడౌన్ లో 09 సిలిండర్స్ రవాణా చేస్తున్న వాహనాలు, 73 ఫుల్ గ్యాస్ సిలిండర్లు, 661 ఖాళీ గ్యాస్ సిలిండర్లు మొత్తం 734 సిలిండర్ల తో పాటు అదే గ్రామంలోని సాయి కాలానికి చెందిన మాదిరి రవీందర్ షాపులో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నట్లు గుర్తించి, 03 తూకం మిషన్స్, 03 గ్యాస్ రీఫిల్లింగ్ మిషన్స్, 53 ఫుల్ గ్యాస్ సిలిండర్లు, 53 ఖాళీ గ్యాస్ సిలిండర్లు, మొత్తం 106 గ్యాస్ సిలిండర్‌లను స్వాధీనపరుచుకొని నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని పటాన్ చెరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కొండను తవ్వి ఎలుకను పట్టింద్రు

రాజకీయ కుట్రతోనే దాడులు
రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న..
ఇకముందు ఎదుర్కొంటా
ప్రజలే అంతిమ నిర్ణేతలు
మా రాజకీయ జీవితం తెల్ల కాగితం లాంటిది
సంపూర్ణంగా సహకరించాం
పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్ చెరు

రాజకీయంగా ఎదుర్కొనలేక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు అసంబద్ధ కారణాలతో ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్, ఐటీ శాఖల పేరుతో దాడులు చేయించడం ప్రజాస్వామ్యానికి పెనుముప్పు లాంటిదని తన 34 ఏళ్ల రాజకీయ జీవితం తెల్ల కాగితం లాంటిదని రాజకీయ కుట్రతోని దాడులు చేస్తున్నారని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం తన నివాసంలో జరిగిన ఈడీ సోదాల అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిపిన సోదాలకు సంపూర్ణంగా సహకరించామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి వ్యాపారాలు నిర్వహించలేదని తెలిపారు. చట్టపరంగా ఎదురుకోవడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజల మద్దతు ఆశీస్సులతో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం జరిగిందని గుర్తు చేశారు. 12 గంటల సోదాల్లో ఏమీ లభించలేదని, కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా సోదాలు ముగిశాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కోవాలి తప్ప ఈడీ, ఐటీల పేరుతో దాడులు చేయించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, వారికి జవాబుదారీగా పని చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఆధార్ సెంటర్లలో ఆప్షన్లు కల్పించాలి

- నారాయణఖేడ్ డివిజన్ సీపీఎం నాయకులు నల్లవల్లి రమేష్



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ఆధార్ సెంటర్లలో మరిన్ని ఆప్షన్లు కల్పించాలని సీపీఎం నారాయణఖేడ్ డివిజన్ నాయకులు నల్లవల్లి రమేడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన నారాయణఖేడ్ ఎంపిడిఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లవల్లి రమేష్‌లి మాట్లాడుతూ నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని ఆధార్ సెంటర్లలో 2 సంవత్సరాలు పైబడిన పిల్లలు ఆధార్ నమోదు కోసం ఆధార్ సెంటర్‌కి వస్తే ఇక్కడ మాకు ఆప్షన్ ఇవ్వలేదని మీరు అమీర్‌పేట్ హెడ్ ఆఫీస్ వెళ్తేనే అవుతుందని చెప్పడం జరుగుతుందన్నారు. నిరక్షరాస్యులైన పిల్లల తల్లిదండ్రులు అమీర్‌పేట్ కార్యాలయానికి ఎలా వెళ్లి నమోదు చేసుకుంటారని ప్రశ్నించారు. వెంటనే స్థానిక ఆధార్ సెంటర్లలో ఆప్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సతీష్, గణేష్ పాల్గొన్నారు.

యోగ డే కార్యక్రమాల ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ- జోగిపేట

ఈనెల 21న యోగ డే సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి గురువారం హై స్కూల్ గ్రౌండ్‌లో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. యోగా చేయడానికి అనువైన స్థలాన్ని వారు అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఆకుల రాంబాబు, చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, రంగ సురేష్, కోరబోయిన నాగరాజు, కమిషనర్ తిరుపతి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిజి వెంకటేశం, పడిగే సత్యం, చిట్యాల మధు, గుర్రపు కృష్ణ, అరిగే రాములు, నందు, మెడికల్ అసోసియేషన్ జిల్లా నాయకులు రమేష్ పాల్గొన్నారు.

బడంపేట్ బేగరీ నర్సింలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాలు



నవతెలంగాణ-జహీరాబాద్

అగ్రవర్ణాల చేతిలో హత్యకు గురైన బేగరీ నర్సింలు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓను కలిసి వినతి పత్రం అందజేశారు. కోహీర్ మండలం బడంపేట్ గ్రామంలో మే 18న రాత్రి సమయంలో వీధిలైట్లు బంద్ చేసి కొంత మంది అగ్రకులానికి చెందిన వాళ్లు మూకుమ్మడిగా బేగరీ నర్సింలును కిరాతకంగా కొట్టి పడేశారని గుర్తు చేశారు. ఇట్టి విషయాన్ని 19వ తేదీ కోహీర్ పోలీస్ స్టేషన్‌లో తొమ్మిది మందిపై పిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది ఎలాంటి విచారణ జరుపలేదన్నారు. బేగరీ రాజయ్య పిర్యాదులో పేర్కొన్న వాళ్లందర్నీ కాకుండా మొక్కుబడిగా ముగ్గురిపై కేసు నమోదు చేసి పోలీసులు చేతులు దులుపుకున్నారని ఆర్డీఓ దృష్టికి తెచ్చారు. జహీరాబాద్ సీఐ, కోహీర్ ఎస్సై ఫిర్యాదులో పేర్కొన్న ప్రతి ఒక్కరినీ ఎఫ్ఐఆర్లో చేర్చి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు వారిని విచారణ జరపకుండా రిమాండ్‌కు తరలించకపోవడం ఏంటని ప్రశ్నించారు. దళితుడైన నర్సింలు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆర్డీవోను కోరారు. డీఎస్పీతో ఫోన్లో మాట్లాడగా సానుకూలంగా స్పందించి అందర్నీ విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని బాధితులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారన్నారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని కుటుంబ సభ్యులు వివిధ సంఘాల నాయకులు తెలిపారు.

యూబీ మేనేజర్ పోస్టును భర్తీ చేయాలి



నవతెలంగాణ-గుమ్మడిదల :

గుమ్మడిదల మండలం బొంతపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ వారం రోజుల క్రితం బదిలీపై వెళ్లడంతో ఇబ్బందు లకు గురవుతున్నామని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది వినియోగదారులు బ్యాంకుకు వచ్చి పనులు కాక తిరిగి వెనక్కి వెళ్లిపోవడం బాధాకరమన్నారు. వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మేనేజర్ పోస్టును భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వినియోగదారులంతా కలిసి ధర్నా చేపడతామని హెచ్చరించారు

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధి లోని లక్ష్మి నగర్‌లో అస్సాంకు చెందిన ప్రదీప్ (56) గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. ప్రదీప్‌కు గుండెనొప్పి వచ్చి పడిపోవడంతో చుట్టుపక్క వాళ్ళు ఆనంద్ కృష్ణారెడ్డికి ఫోన్ చేసి చెప్పడంతో ఆయన వచ్చి హాస్పిటల్‌కి తరలించారు. రెండు రోజులుగా చికిత్స పొందుతూ బుధవారం ప్రదీప్ మృతి చెందారు. హాస్పిటల్ వాళ్ళు ఆనంద్ కృష్ణారెడ్డికి చనిపోయాడని చెప్పడంతో ఆనంద్ కృష్ణారెడ్డి వాళ్ల కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పడంతో అతని కుమారుడు ఫోన్లో మాట్లాడుతూ సార్ మా నాన్నను చూడాలని ఉంది రావడానికి తమ దగ్గర డబ్బులు లేవని, తాము రాలేమని చెప్పారు. ఇప్పుడు మీ నాన్నను చూడలేకపోతే నువ్వు ఎప్పుడు చూడలేవని ఊర్లో ఎవరి దగ్గరన్న డబ్బు తీసుకొనిరా ఇక్కడికి వచ్చాక తాను డబ్బు సాయం చేస్తానని ఆనంద్ కృష్ణారెడ్డి మృతుని కుమారుడికి భరోసా ఇచ్చారు. మృతుని కుమారుడు వచ్చాక ఆనంద్ కృష్ణారెడ్డి సొంత డబ్బులతో అంత్యక్రియలు పూర్తి చేశారు.

నులిపురుగులను నివారిద్దాం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మిర్జాపూర్ (బి), హద్నూర్ లోని అన్ని ప్రభుత్వ పాఠశాల లు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పాటు ఆస్పత్రిలో వైద్యులు ప్రియాంక, ఎంపీడీవో సురేష్ పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. పిల్లలు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నట్టల నివారణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు ప్రియాంక సూచించారు. ఈ కార్యక్రమంలో హద్నూర్ కాలేజి ప్రిన్సిపాల్ అశోక్, పాఠశాల హెచ్ఎం విజయ కుమారి, సెక్రెటరీ గాయత్రి, వైద్య సిబ్బంది శ్యామల, మల్లికార్జున్, హర్షవర్ధన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జా తీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్లొల్ల సంజీవ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య వైద్యం మీద దృష్టి కేంద్రీకరించి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అందరూ బాగా చదివి తల్లిదండ్రులకు, నారాయణఖేడ్‌కు మంచి పేరు తేవాలన్నారు అనంతరం నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యాదవ్ రెడ్డి, మన్మథ కిషోర్, డాక్టర్ రాజేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం



నవతెలంగాణ-మునిపల్లి

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం మునిపల్లి మోడల్ స్కూల్‌తో పాటు జెడ్పీహెచ్ఎస్, అయా గ్రామాల్లోని విద్యార్థులకు మండల వైద్య అధికారి మనుజా రెడ్డి ఆధ్వర్యంలో టాబ్లెట్లు వేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మనుజా రెడ్డి మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రలు ఎటువంటి హాని చేయవని ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు మాత్రలు వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందన్నారు, ఈ మాత్రాల వల్ల పిల్లల్లో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత బరువు తగ్గడం, కడుపునొప్పి ఇలాంటి వాటిని నివారించవచ్చన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి పిల్లలకు మాత్రలు వేసేలా అటు సిబ్బంది ఇటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరు నులి పురుగులను వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మొగులయ్య, పిహెచ్ఎన్ చంద్రబాను, సూపర్వైజర్ విజయలక్ష్మి ఎం ఎల్ హెచ్ పి ప్రశాంత్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు మునిపల్లిలో రైతు సదస్సు

- హాజరుకానున్న సివిల్ సీనియర్ జడ్జి రమేష్

నవతెలంగాణ -మునిపల్లి: శుక్రవారం మునిపల్లి రైతు వేదికలో జిల్లా న్యాయ సేవా శాఖ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహిస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి శివకుమార్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రైతు సదస్సుకు ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, సెక్రెటరీ రమేష్ హాజరుకానున్నారని తెలిపారు. ఈ సదస్సులో రైతులు, డీలర్లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఫుడ్ సేఫ్టీపై నిర్లక్ష్యం వద్దు



- కల్తీ చేస్తే కఠినచర్యలు
- ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆహార పదార్థాల పట్ల నిర్లక్ష్యం వద్దని, కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ ఇస్పెక్టర్ ధర్మేందర్ అన్నారు. గురువారం సంగారెడ్డి లోని ఫసల్వాడి ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజ్‌లో ఉన్న ప్రైవేట్ హాస్టలను ఎఫ్ఎస్ఎస్ఎఐ బందం మొబైల్ ప్రయోగశాల అండ్ ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ బందంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ మాట్లాడుతూ నాసిరకం ఆహార పదార్థాలను, తారీకు ముగిసిన ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు ఇతర ఆహార వ్యాపారస్తులు కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలను విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఫుడ్ సేఫ్టీ కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్ కళాశాల సమీపంలోని ఫసల్వాడిలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్తో పాటు ఎఫ్ఎస్ఎస్ఏఐ బందం సాయి మణికంత బాలికల వసతి గృహం, ప్రైవేట్ హాస్టళ్లను తనిఖీలు నిర్వహించగా. ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ ప్రముఖ ప్రదేశంలో ప్రదర్శించబడలేదన్నారు. వంటగది ప్రాంగణంలో ఈగలు వుండటం, మైదా పిండి లో బ్లాక్ బగ్స్ (లక్క పురుగులు) వుండట, వంటగది ఆవరణ అపరిశుభ్రతగా ఉన్నాయన్నారు. కూరగాయలు నిల్వ చేసే ప్రదేశంలో సాలెపురుగులు తిరుగుతున్నాయన్నారు. డస్ట్బిన్లు తెరవబడివుండటం, తెగులు నియంత్రణ నిర్వహణ, ఫుడ్ హ్యాండ్లర్లకు మెడికల్ రికార్డు లేకపోవడం, త్రాగునీటి పీహెచ్ పరిమితి మించి ఉండడం హానికరమన్నారు. ఆశిష్ బాయ్స్ హాస్టల్ హాస్టెల్లో తనికీలు నిర్వహించగా వంటగది ప్రాంతంలో ఈగలు వుండటం, వంటగది అపరిశుభ్రంగా వుండటం, కిచెన్ ఫ్లోర్ టైల్స్ విరిగిపోయి వుండటం గమనించారు, ఆవాల పొడి ప్యాకెట్లు రూ.245 గడువు ముగిసినట్లు గుర్తించి వాటిని విస్మరించారన్నారు. ఫుడ్ హ్యాండ్లర్లు హెడ్ క్యాప్స్ మరియు అప్రాన్లు దరించి వుండకపోవటం, ఫుడ్ హ్యాండ్లర్లకు మెడికల్ రికార్డు లేకపోవటం, రూ.2000 విలువైన లేబుల్ లేని కసూర్ మేతి, గణేష్ జీడిపప్పు, రూ.300 విలువైన సీల్డ్ ప్యాకెట్లలో లేబుల్ లేని సెమీ ప్రిపేర్ చపాతీలు వుండటం గమనించి సీజ్ చేశామన్నారు. తాగునీరు నిల్వ వుండె ట్యాంక్ తుప్పు పట్టి ఉండన్నారు. రూ.360 విలువైన కార్న్‌ఫ్లోర్ లో నల్ల బీటిల్స్ సోకివుండటం గమనించామన్నారు. కల్తీ చేసినట్లు అనుమానించిన కారంపొడి రూ.500 నమూనా సేకరించి ల్యాబ్ కు పంప బడిందన్నారు. ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ లేనందున నోటీసు జారి చేసినట్లు తెలిపారు. శ్రీ వెంగమాంబ మెస్ లో తనికీలు నిర్వహించగా వంటగదిలో డస్ట్‌బిన్స్ తెరిచి వుండటం, కూరగాయలు నేలపై పోయడం కనిపించిందన్నారు. ఫుడ్ హ్యాండ్లర్లు హెడ్క్యాప్స్, అప్రాన్లు లేకపోవటం, వంటగది అస్తవ్యస్తంగా అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. ఫంగల్ సోకిన ఉల్లిపాయలు వుండటం, ఎడిబుల్ ఆయిల్ మొత్తం ధ్రువ గణన పరిమితి కంటే ఎక్కువగా వుండటం గమనించామన్నారు. ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ లేనందున నోటీసులు జారి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్-ఎస్ఎఐ అండ్ మొబైల్ ప్రయోగశాల బందాలు పాల్గొన్నాయి.



ఆశ పడ్డ నోట్లో పాచి పడ్డట్లు అయింది తెలంగాణ



- ఆరు నెల్ల పాలనలో అన్ని వైఫల్యాలే
- అరు గ్యారెంటీల అమలు కోసం కొట్లాడుతం
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీ ఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన దానికన్న ఎక్కువ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ వల్ల ఆశ పడ్డ నోట్లో పాచి పడ్డ చందంగా తెలంగాణ పరిస్థితి మారిందని సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. మరో పక్క బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలను కూడా కొనసాగించడం లేదన్నా రు. పరిపాలన ఎంత అధ్వాన్నంగా ఉందో సంగారెడ్డి నియోజకవర్గానికి రండి వాస్తవ పరిస్థితి ఏంటో చూపిస్తా అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల పరిస్థితి ఎట్లుండె? ఇప్పుడెలా ఉందో నేరుగా చూడండి అని హితవు పలికారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నరు ఏమైందని, అదంతా బోగస్ అయ్యిందా లేదా అని ప్రశ్నించారు. కౌలు రైతులకు కూడా పంట పెట్టుబడి సాయం ఇస్తా అన్నారు ఏమైందని నిలదీశారు. ఉపాధి హామీ కూలీలకు రూ.12 వేలు ఇస్తాం అన్న హామీ కూడా పట్టలేదని పేర్కొన్నారు. వానాకాలం నుంచి ఎకరాకు రూ.7500 రైతుబంధు ఇస్తామని చెప్పి రైతుల్ని మోసం చేశారని విమర్శించారు. అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని చెప్పిన మాట ఏమైంద న్నారు. కాంగ్రెస్ అంటేనే బోగస్ అని హెద్దేవ చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం బారులు తీరిన రైతులపై లాఠీలతో కొట్టించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని నిలదీశారు. సాగునీరు, కరెంటు మాత్రమే కాదు.. విత్తనాలు కూడా రైతులకు అందించలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం చేరుకున్నదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతన్న బతుకులు ఆగమయ్యాయి. ఐదు నెలల్లోనే రైతులు రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. సాగు నీటి కొరత, కరెంటు కొరత, విత్తనాల కొరత, ఎరువుల కొరత ఇవన్నీ ఐదు నెలల కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనతలు అని పేర్కొ న్నారు. రైతును రాజుని చేయాలనే ఉద్దేశంతో కెసిఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కెసిఆర్ తొమ్మిది ఏళ్ల పాలనలో 69 లక్షల మంది రైతులకు రైతు బంధు కింద రూ.72,972 కోట్లు ఇచ్చామన్నారు. లక్షా 11 వేల మందికి రైతు బీమా కింద రూ.6488 కోట్లు, రైతు రుణ మాఫీ కింద రూ.30,391 కోట్లు, పవర్ సబ్సిడీ కింద రూ.61,708 కోట్లు, మైక్రో ఇరిగేషన్ కింద రూ.2,237 కోట్లు, ఇతర రైతు సంక్షేమ పథకాల కింద రూ.11,401 కోట్ల ఆర్థిక సహాయం కలిపితే రూ.1,85,972 కోట్లు గడిచిన తొమ్మిది ఏళ్లలో ఒక్క రైతు సంక్షేమం కోసమే ఖర్చు చేసిన ఘనత బీ ఆర్ ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇవన్నీ రైతుల సంక్షేమం గురించి చేశామన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన రైతు బంధు కూడా సకాలంలో ఇవ్వలేదన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు అసలు కాంగ్రెస్ పార్టీకీ ఎక్కడిదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి అడ్డంగా మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా..? అన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింగ్ రావు, గోవర్ధన్, జీవి శ్రీనివాస్, మల్లేశం, జలెందర్, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలి



- బాలికల్లో రక్తహీనత పోవాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి
- సంవత్సరంలో రెండు సార్లు నులిపురుగులు మాత్రలు వేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

అమ్మాయిలు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఎదగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . గురువారం సంగారెడ్డి కేంద్రం , కింది బజార్లో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా పాఠశాలలోని పిల్లలకు నులిపురుగులు (అల్బెన్డ జోల్) మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నులి పురుగుల వల్ల రక్తహీనత , బలహీనత, ఆకలి మందగించడం, కడుపునొప్పి, శారీరకంగా , మానసికంగా ఎదగకపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు . దీనిద్వారా చదువులో వెనుకబడతారని , భవిషత్ పాడవుతుంది తెలియజేసారు . పిల్లలు బాగా చదవాలంటే ఆరోగ్యంగా ఉండాలన్నారు. చాలామంది బాలికల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని, ఈ సమస్య ను అధికమించాలంటే మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. తద్వారా రక్తహీనతను అధికమించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంవత్సరంలో రెండు సార్లు అల్బెన్డ జోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని అన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరూ ఈ మాత్రలు వేసుకోవాలన్నారు . ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని , చేతులు శుభ్రత ఎలా చేసుకోవాలి అనే దానిపై పిల్లలకు అవగాహన కల్పించారు . అమ్మాయిలు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డి ఐ ఓ డాక్టర్ శశాంక్ దేశ్పాండే , జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్ శశాంక్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రోజా, శ్రీరామ్ సుధాకర్, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై ఎస్‌హెచ్‌ఒలకు శిక్షణ



- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతి ఒక్క పోలీస్ అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు హాజరైన జిల్లా పోలీసు అధికారులను ఉద్యేశించి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ జూలై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అందుకు అనుగుణంగా జూలై 1వ తేది నుండి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాలైన (1) భారతీయ న్యాయ సంహిత, (2) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (3) భారతీయ సాక్ష్యా అధినియం-2023. వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమన్నారు. కొత్త చట్టాలపై అవగాహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, అరెస్ట్, వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పుల గురించి వివరించారు. అనంతరం అదనపు ఎస్పీ. ఎ. సంజీవ రావ్ మాట్లాడుతూ భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కొరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, యస్.బి ఇన్స్పెక్టర్స్ శివలింగం, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, యస్.హెచ్.ఒ.లు, తదితరులు పాల్గొన్నారు.

తీరు మారకుంటే బాగుండదు.. మేనేజర్‌పై ఆగ్రహం







- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
- రైతుల ఖాతాలను హోల్డ్ చేయొద్దు
- వ్యవసాయ శాఖ అధికారి రమేష్ చౌహాన్

నవతెలంగాణ- వట్‌పల్లి

ఆగస్ట్ 15 నాటికి రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ రైతుల బ్యాంకు ఖాతాల్ని హోల్డ్‌లో పెట్టడం ఏంటని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రైతుల ఖాతాల్ని హోల్డ్‌లో పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న వికాస్ బ్యాంకు మేనే జర్ జనార్దన్‌ను ఈ సందర్భంగా నిలదీశారు. రైతు లకు సంబంధించిన ఖాతాలను హోల్డ్‌లో ఎందుకు పెడుతున్నారని అడిగారు. హోల్డ్‌లో పెట్టొద్దని గత సంవత్సరం కూడా అధికారికంగా లీడ్ బ్యాంకు ప్రభుత్వ ఉత్తర్వు కాపీలను కూడా అందజేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ చౌహాన్ మేనేజర్ జనార్దన్‌కు గుర్తు చేశారు, ఏ ఉత్తర్వుల ప్రకారం రైతు బందు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సంబంధించిన పెన్షన్ల డబ్బులను నిలుపుదల చేస్తూ పంట రుణము రెన్యువల్ రికవరీ పేరుతో నిలుపుదల చేస్తూ ఖాతాలను హెూల్డ్‌లో పెట్టి ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. బ్యాంకు పరిధిలో తొమ్మిది గ్రామాలకు 2000 ఖాతాలు గ్రామీణ వికాస్ బ్యాంకు పరిధిలో ఉండగా సుమారు 800 ఖాతాల వరకు హోల్డ్‌లో దారుణం అన్నారు, సామాజిక సేవలకు వినియోగించుకునేందుకు ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను పంట రుణం చెల్లిస్తేనే పెన్షన్ డబ్బులను చెల్లిస్తామని బ్యాంకు మేనేజర్ పెన్షన్ దారులకు చెప్పడంపై విడివిడిగా మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి మేనేజర్ వైఖరి పై తీవ్రంగా విరుచుకు పడ్డారు. ఏ జీవో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎంతమందివి హెూల్డ్‌లో పెట్టావో నివేదిక ఇవ్వాలని మేనేజర్‌ను కోరారు. వైఖరి మార్చుకుం టావా ఖాతాలను హెూల్డ్ నుండి తొలగిస్తావా ఏదో ఒకటి తేల్చాలని రెండు రోజుల్లో ఖాతాలో నుండి హెూల్డులను తొలగించకుంటే వృద్ధులు వికలాంగులు వితంతు వులు రైతులతో కలిసి బ్యాంకును ముట్టడించేందుకు పిలుపు ఇవ్వవలసి వస్తుందని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ నియోజకవర్గంలోని మండలంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఏకపక్ష నిర్ణయాలతో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ రైతుల పట్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పట్ల అవలంబిస్తున్న మొండి వైఖరి మార్చు కోవాలన్నారు. లక్యా నాయక్ తండ చెందిన నిర్మలపై రెండు సంవత్సరాల క్రితం పంట రుణము తీసుకోగా గత సంవత్సరము కుటుంబ అవసరాల నిమిత్తము గోల్డ్ లోను రూ.2 లక్షలు తీసుకొని గోల్డ్ లోన్ ఇంట్రెస్ట్ చెల్లించేందుకు బ్యాంకుకు వచ్చిన మహిళ నిర్మల భాయ్‌కి పంట రుణం ఇంట్రెస్ట్ చెల్లిస్తేనే గోల్డ్‌లోన్ ఇంట్రెస్ట్ తీసుకుంటామని గోల్డ్‌లోను ఇంట్రెస్ట్ తీసుకోకుండా నిరాకరించాడని పేర్కొన్నారు. ఎస్బి ఖాతాలో రూ.28000 ఉండగా వాటినైన గోల్డ్‌లోన్ ఇంట్రెస్ట్ కింద జమ చేసుకోవాలని నిర్మల సూచించినా ఆమెను పట్టించుకోకపోవడంతో అక్కడే ఉన్న ప్రజాప్రతినిధులు వ్యవసాయ అధికారులు మేనేజర్ మొండి వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగారెడ్డి, బసంత్రావు, దిగంబర్ రావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి మౌలిక, పింఛను బాధితులు ఉన్నారు.

అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల పరిశీలన

ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలోని శెట్టిపల్లి కలాం బండపోసనపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలను ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు పోషకాహారాన్ని సక్రమంగా అందిస్తున్నారని అంగన్వాడి టీచర్లను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సంఖ్యను రిజిస్టర్‌లను పరిశీలించారు. బడిబాట కార్యక్రమంలోని విషయాలను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలను పరిశీలించి పనులను పరివేక్షించారు. వీరి వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుధాకర్ గౌడ్, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, తలారి మల్లేష్, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

సేంద్రియ ఎరువులతో పంటలు పండించాలి

వ్యవసాయ అధికారిని స్రవంతి



నవతెలంగాణ-మనోహరాబాద్

రైతులు రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులతో పంటలు పండించి అధిక దిగుబడులను పొందాలని వ్యవసాయ అధికారిని స్రవంతి సూచించారు. గురువారం మండలంలోని కోలాయిపల్లి పిటి గ్రామంలో రైతు గణేష్ తన పొలంలో వేసిన జనుము విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని స్రవంతి మాట్లాడుతూ రైతులు రసానిక ఎరువులను తగ్గించి సేంద్రియ పద్ధతులను పాటించాలన్నారు. జనుము విత్తనాలతో వచ్చిన పంటను దుక్కిలో దున్నేసి తొక్కించాలని సూచించారు. దాంతో భూసారం బాగా పెరిగి సేంద్రియ పద్ధతిలో పంటలు బాగా పండుతాయి అని సూచించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, రైతు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి డయాగ్నో సెంటర్ ప్రారంభోత్సవం

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సాయి డయాగ్నో సెంటర్‌ను గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అనంతరెడ్డి మోహన్ రెడ్డి రమేష్ గౌడ్, పడిన నరసింహులు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వివిధ రకాల జబ్బులకు గురైన వారి రక్తనమునాలను సేకరించి ల్యాబ్‌లో టెస్ట్ చేసి సరియైన రిపోర్టును రోగులకు అందజేసి మండలంలో ఉన్న ప్రజానీకానికి అందుబాటులో ఉండాలని ల్యాబ్ టెక్నీషియన్ బొడ్డు మైపాల్‌కు సూచించారు. అందరికీ అందుబాటులో ఉండి సేవలు చేయాలని సూచించారు. మానవసేవయే మాధవసేవగా పరిగణించి రోగులకు సేవ చేసి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి మోహన్ రెడ్డి, రమేష్ గౌడ్, కోదండ కృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, మరికొంతమంది ఉన్నారు.

ఉదారత చాటిన పూర్వ విద్యార్థి

వైద్యులు మన్నె ఉపేందర్



నవతెలంగాణ-పాపన్నపేట

తాను చదివిన పాఠశాలను మరువకూడదని. తాను వైద్య వృత్తిలో విదేశాల్లో స్థిరపడినా ఏదైనా సహాయం చేయాలనే తలంపుతో సేవకు శ్రీకారం చుట్టాడు. వివరాల్లోకి వెళ్లితే మన్నె ఉపేందర్ ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం పాపన్నపేటలో చేశాడు. తాను చదివిన పాఠశాలకు కావలసిన వస్తు సామాగ్రి ఫర్నిచర్, నీటి శుద్ధి యంత్రం, అల్మారా, బూట్లు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ కిట్లు, గ్రంధాలయ పుస్తకాలు, భోధనాభ్యసన సామాగ్రిని వారి ప్రతినిధి కైలాస్ రాజేశ్వర్ అందించారు, విలువైన సామాగ్రి అందించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మండల నోడల్ అధికారి ప్రతాపరెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ శ్రీనివాస్ రావు పాఠశాల చైర్మన్ భవాని, మాజీ చైర్మన్ దుర్గా గౌడ్, ఉపాధ్యాయులు సంగీత, జయ వర్ధన్, నాగరాజు కిషన్ అంజాగౌడ్, రాజు ఎల్లం పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ హాస్టల్‌లో ఏఎన్ఎంకు దరఖాస్తులు

నవతెలంగాణ-రామాయంపేట

రామాయంపేట పట్టణంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌లో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టుకు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అమ్ తుమ్ జమాల్ అస్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు ఇంటర్‌తో పాటు, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసి ఉండాలని తెలిపారు. ఈ ఉద్యోగానికి నెలవారి వేతనం రూ.7,800 ఉంటుందని, ఈనెల 24 లోపు మోడల్ స్కూల్ హాస్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వేతనాలు ఇప్పించండి సారూ..

ఆర్డీవో జయ చంద్రారెడ్డికి వినతి



నవతెలంగాణ-మనోహరాబాద్

పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. బుధవారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ఐదు నెలలుగా జీతాలు లేక మేము ఇట్లా బ్రతకాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాపై ప్రభుత్వం ఎందుకు కక్ష కట్టిందని ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్లు మాకు కూడా నెల నెల వేతనాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈనెల 24వ తేదీ నాడు చలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా ఉంటుంది కాబట్టి గ్రామపంచాయతీ కార్మికులందరూ ఈ యొక్క ధర్నాను జయప్రదం చేయాలని కోరారు యొక్క కార్యక్రమంలో తూప్రాన్ మండల ఉపాధ్యక్షులు శేఖర్ వెంకటేష్, రాజు బాలయ్య, బిక్షపతి కిష్టయ్య, వీరేష్ రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో వికలాంగుల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, జిల్లా ఉపాధ్యక్షులు మాదాపూర్ గౌతమ్ ఆధ్వర్యంలో వికలాంగుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు చిన్నబోయిన రాజు, ఉపాధ్యక్షులు నర్సింలు, కోశాధికారి కట్ల చంద్రం, కార్యదర్శులు కురుమ చంద్రం, ముత్యాలు, సహాయ కార్యదర్శి రఘుపతి, ఎండి సోఫియా బేగంలను ఎన్నుకున్నారు. గౌతమ్ మాట్లాడుతూ రోజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్ 4016ను 6000లకు పెంచాలని, రిజర్వేషన్ అమలు చేయాలి, ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలి, వారికి ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలి, వికలాంగులకు జరుగుతున్న వేధింపులు దౌర్జన్యాలు అరికట్టాలి వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలి, ఆర్టికల్ 17 ప్రకారం వికలాంగులు శారీరక మానసిక అభివృద్ధికి తగిన గౌరవం పొందే హక్కు ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

మా భూమి మాకు దక్కేంతవరకు పోరాటం చేస్తాం



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సర్వే నెం.824లో గల 6 ఎకరాల భూమి బీడీ కార్మికులందరూ కలిసి 35 సంవత్సరాల క్రితం కొనుగోలు చేయడం జరిగిందని, అట్టి భూమిని, ఒకరికి 2 గంటలు చొప్పున కొలతలు లేకుండా మొత్తం 6 ఎకరాల భూమిని బీడీ కార్మికులు సొంత డబ్బులతో కొనుగోలు చేశామన్నారు. అట్టి భూమిలో బీడీ కార్మికులకు ఇల్లు మంజూరు అయినాయి. అందుకు కొంతమంది ఆ స్థలంలో 60 గజాలు చొప్పున ఇండ్ల నిర్మాణం చేసుకున్నారు. మరికొంతమంది ఎలాంటి నిర్మాణం చేయలేదు. వారి వారి కుటుంబాల అవసరాల రీత్యా కట్టిన ఇళ్లను మాత్రమే వేరే వారికి విక్రయించడం జరిగింది. ఇల్లు నిర్మాణాన్ని మాత్రం అమ్మడం జరిగింది కానీ ఇంటి చుట్టు ఉన్న కాలు స్థలాలు అమ్మలేదని ఆ కాలి స్థలాలు అక్రమంగా పాతిన హద్దులను మేమే తొలగించామన్నారు. మా ఖాళీ స్థలం భూమి మాకే వర్తించే విధంగా చూడాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కాలి స్థలాలను అన్యాక్రాంతం చేసి ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని లేనియెడల కలెక్టర్ కార్యాలయం వెళతామన్నారు. ఏదైనా ఈ స్థలానికి సంబంధించి క్రయవిక్రయాలు జరిగితే బీడీ కార్మికుల నిర్ణయం మేరకు రిజిస్ట్రేషన్ జరగాలని తాహసిల్దార్ సురేష్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై తహసిల్దార్‌ను వివరణ కోరగా ఆర్ ఐ సర్వేలను గ్రామానికి అధికారులను పంపించి స్థలాన్ని సర్వే చేపట్టి అట్టి నివేదికను పై అధికారులకు పంపిస్తామన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. బీడీ కార్మిక మహిళలు కళావతి, కౌసల్య, లక్ష్మి, నాగలక్ష్మి, సిద్ధవ్వ, రాజ్ బి, కాసింబి, తదితర బీడీ కార్మిక మహిళలు పాల్గొన్నారు.

నులి పురుగులను నిర్మూలించాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

















నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం జరిగిన నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఒక సంవత్సరం వయస్సు పిల్లల నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 2,36,000 మంది పిల్లలకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో, అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు స్వయంగా సిబ్బందిచే వేయడం జరుగుతుందని, ఈ మాత్రల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు కలగవన్నారు. ఈ మాత్రలు ఆరోగ్య సిబ్బందిచే పంపిణీ చేయబడుతుందని ఒక అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకొని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. మెదక్ జిల్లాలోని ప్రతి పాఠశాల ప్రతి అంగన్వాడీ కేంద్రము ప్రతి కాలేజీలో ఒకరు విధిగా మాత్రల అందించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని గ్రామస్థాయిలో పట్టణ స్థాయిలో టామ్ టామ్ చేయడం ద్వారా ప్రజలందరికీ నులిపురుగుల నిర్మూలన కోసం ప్రచారం చేయాలని ఆదేశించారు. నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి అన్ని రకాలుగా వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉండాలని క్షేత్రస్థాయిలోకి వైద్య సిబ్బంది వెళ్లి కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. అనంతరం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు స్వయంగా పిల్లలకు వేసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో పాటు అధికారులు సిబ్బంది కూడా వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, సిద్దిపేట ఆర్డిఓ జయచంద్రారెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రెడ్డి, వైద్య సిబ్బంది, కౌన్సిలర్లు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

నులి పురుగులను నివారించే బావి భారత పౌరులను కాపాడుదామని, పబ్లిక్ హెడ్ నర్స్ వసంత అన్నారు. గురువారం మండల పరిధిలోని పాల్వంచ, బోడుమెట్పల్లి, బర్దిపూర్, గ్రామాలలో, సంవత్సరము నుంచి 19 సంవత్సరాల నిండిన పిల్లలకు నూలి పురుగుల నివారణ మాత్రలు పంచారు. అనంతరం ఆమె వారి తల్లిదండ్రుల నిర్దేశించి మాట్లాడారు. నూలు పురుగులు పిల్లల ఎదుగుదలను కట్టడి చేస్తుందని, ఎదిగే పిల్లల పోషకాహారాన్ని లోపంతో ఈ నూలు పురుగులు పిల్లల గర్భంలో ఉంటాయని, పిల్లలు తీసుకున్న ఆహారాన్ని అవి సేకరించి పిల్లల ఎదుగుదలను కట్టడి చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభంలో పిల్లలకు కిశోర బాలికలకు నులి పురుగుల నివారణ కోసం మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ మాత్రలు వేసుకోవడం వల్ల నూలు పురుగులు చనిపోయి పిల్లల జీర్ణశక్తి పెరుగుతుంది అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా మాత్రలు వేసుకునేలా చర్యలు చేపట్టాలని చెప్పారు.

నవతెలంగాణ-నిజాంపేట

నులిపురుగు నివారణకు టాబ్లెట్లను మండల పరిధిలోని నందిగామ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్ చేతుల మీదుగా వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నూలు పురుగు నివారణ కోసం టాబ్లెట్లు వేయడం జరుగుతుందన్నారు. వర్షాకాలం లో అంటూ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందాని విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అంజలి, ఆశా వర్కర్ గౌరీ, హై స్కూల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

చిన్నపిల్లల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనతకు కారణమయ్యే నులి పురుగులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, తల్లిదండ్రులు 19 ఏళ్ల లోపు పిల్లలందరికి, కిశోరబాలికలకు తప్పకుండా నులిపురుగుల మాత్రలను వేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైద్యురాలు వేదశ్రీ, సీనియర్ నాయకులు సురేందర్రెడ్డి, మధు, నారాగౌడ్ అన్నారు. గురువారం స్థానిక కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాణి, ఎంపీటిసి వీణసుభాష్ గౌడ్, దాచ సంగమేశ్వర్, వైద్య సిబ్బంది సాయిలు, వెంకటేశం తదితరులున్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని కలకల్ ఎంపీటీసీ నత్తి లావణ్య మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా కాలాకల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు పరిశుభ్రతను పాటించాలని క్రమం తప్పకుండా చేతులను కడుక్కుని భోజనం చేయాలని సూచించారు. నులిపురుగుల కారణంగా కడుపులో నొప్పి రావడం. ఆకలి వేయకపోవడం లాంటి కారణాలు ఉంటాయని ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు విద్యార్థులు చిన్నారులు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి. ఏఎన్ఎంలు వరలక్ష్మి, స్వర్ణలత, ఆశా వర్కర్లు లక్ష్మి సుజాత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

జాతీయ నులిపురుగుల దినం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్యలతో కలిసి 18 సంవత్సరాల లోపు చిన్నారులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడారు 18 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగులు ఎక్కువగా ఉండి పిల్లల ఎదుగుదలకు రక్తహీనతకు గురిచేస్తాయన్నారు. ఎదిగే దశలో నులిపురుగుల వలన మానసికంగా శారీరకంగా ఎందుకనివ్వకుండా తీవ్ర ప్రభావాన్ని చూపెడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, అనంతరెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, మోహన్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, పడిగ నరసింహులు, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల వ్యాప్తంగా గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వై.రవి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ కరీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రవికుమార్, షేక్ కరీం, ఎంపీటీసీ సత్యనారాయణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళి మోహన్, ఉపాధ్యాయ బృందం పిల్లకు మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ నులి పురుగులు పరాన్న జీవులని, వాటి వల్ల ఆస్కారియాసిస్ వ్యాధి వస్తుందని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న, పాఠశాలకు రాని పిల్లల కోసం ఈ నెల 27 న మళ్ళీ ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

నవతెలంగాణ-చేగుంట

ప్రతి ఒక్క వ్యక్తి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అని ఎంపిపి మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండల కేంద్రంలోని ఎస్టి గురుకుల పాఠశాల, కాలేజీలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ నులి పురుగుల మాత్రలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఎంపీపీ మాసుల శ్రీనివాస్ హాజరై డాక్టర్ అనిల్ కుమార్‌తో కలిసి ఆల్బెండాజోల్ విద్యార్థులకు మాత్రలు వేశారు. ప్రతి ఒక్కరూ నూలి పురుగు మాత్రను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెంకటలక్ష్మి, ప్రిన్సిపాల్ వాణి శ్రీధర్, ఉపాధ్యాయురాలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ సందర్భంగా విద్యార్థులకు చిన్నపిల్లలకు నట్టల మందు మాత్రలను ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, చిన్నపిల్లలకు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు వేయాలని విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా నులి పురుగు నివారణ మాత్రలు వేయించాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులు ఉంటున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని వాటికి తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యకరమైన ఆహారం తీసుకొని బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాబ్య నాయక్, పట్టణ మున్సిపల్ ఛైర్మెన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీం ఉద్దీన్, డిఎంహెచ్ఓ విజయ నిర్మల, సీనియర్ నాయకులు సత్యం గౌడ్, షేక్ హుస్సేన్, తొంట వెంకటేష్, మొహమ్మద్, మండల అధ్యక్షులు భోగ శేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, సూరారం నర్సింలు,జ్ఞానేశ్వర్ గుప్త, సర్పంచ్‌లు, సేనాదిపతి, రవి కుమార్, పట్టణ కౌన్సిలర్, తంగేడుపల్లి ఆంజనేయులు, రాంచందర్, నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ చేసిన వ్యవసాయ శాఖాధికారులు



నవతెలంగాణ-వెల్దుర్తి

ఎరువులను రైతులకు అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని ఏడిఏ కౌడిపల్లి పుణ్యవతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ పుణ్యవతి మాట్లాడారు. ఫర్టిలైజర్ షాపుల్లో ఎప్పటి కప్పుడు స్టాక్ రిజిస్టర్‌ను మెయింటైన్ చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు లు కొనుగోలు చేసే ముందు బిల్లులను తప్పకుండా తీసుకోవా లన్నారు. విత్తనాలను వాడిన తర్వాత వాటికి సంబం ధించిన బ్యాగులను పంట చేతికి వచ్చేవరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. రైతులు ఆథరైజ్డ్ గలిగిన షాపులో మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. బిల్లులను తప్పకుండా భద్రపరుచుకోవాలని అన్నారు.



నవతెలంగాణ-నిజాంపేట

మండల వ్యాప్తంగా పలు విత్తన సముదాయాలను ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి రాజ నారాయణ సందర్శించి తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరు విత్తన డీలర్లు విత్తన నియంత్రణ చట్టం 1983 లోబడి వ్యాపారం నిర్వహించాలని తప్పనిసరిగా విత్తన లైసెన్సును కలిగి ఉండాలని, విత్తనాలకు సంబంధించిన స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు సరిచేసుకోవాలని, విత్తన స్టాకు వివరాలను ఎప్పటిక ప్పుడు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని, స్టాకు బోర్డులను తప్పని సరిగా ప్రదర్శించాలని సూచించారు, రైతులకు అమ్మిన విత్తనాలకు తప్పని సరిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే ఉద్దేశంతో విత్తన నాణ్యత ప్రమాణాలను పరిశీలించడానికి పలు విత్తన దుకాణాల నుంచి విత్తన నమూనాలను సేకరించి పరీక్ష కోసం విత్తన పరీక్ష కేంద్రం హైదరాబాద్ కు పంపించడం జరిగిందన్నారు.

జీడిపల్లిలో దరఖాస్తుదారుల భూమి పరిశీలన

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మనోహరాబాద్

జీడిపల్లిలో దరఖాస్తుదారుల భూమిని పరిశీలించిన రైతులకు తమకు ఉండాల్సిన భూమి కంటే మూడెకరాల భూమి తక్కువగా ఉందంటూ సర్వే నిర్వహించి తమ భూమిని తమకు అప్పగించాలంటూ రైతులు దరఖాస్తు చేసుకోవడంతో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మోకా పరిశీలన చేశారు. మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన సుమారు 15 మంది రైతులు గ్రామంలోని 323 సర్వే నెంబర్లు ఉన్నారు. కాగా పాత రికార్డు ప్రకారం 13 ఎకరాల 32 గుంటలు ఉండగా, ధరణికి 18 ఎకరాల 39 గుంటల భూమి ఉన్నట్టు తెలిపారు. కానీ తమకు మొత్తం 23 ఎకరాల వరకు భూమి ఉండాల్సి ఉందని, దానిని ఎవరో ఆక్రమించినట్టు తమ భూమిని తమకు ఇప్పించాలంటూ రైతులు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దాంతో కలెక్టర్ ఆదేశాలతో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జీడిపల్లిలోని రైతుల భూమిని మోకా పరిశీలన చేశారు. భూమిలో ఎవరు కబ్జాలో ఉన్నారంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సర్వేయర్ దత్త స్వరూప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ గేటుకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.గురువారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా చేసి గేటుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 52 వేల మంది పనిచేస్తున్నారని అన్నారు. వారికి తొమ్మిది నెలలుగా వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో అనేక సేవలు అందిస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబించడం సరైంది కాదు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే పంచాయతీ కార్మికు ల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సలీం, నర్సింలు, మల్లేశం, పోచయ్య లింగం, పెంటయ్య, కృష్ణ పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్ టౌన్

గిరిజన సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాల్లో సంక్షేమ అధికారుల పోస్టుల కోసం నిర్వహించే గ్రేడ్ 2 పరీక్షలు ఈనెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు సమయానికి ఒక గంట ముందు హాజరు కావాలని సూచించారు. 24వ తేదీ నుంచి ఉదయం 10 గంటలకు మొదటి సెషన్ పరీక్ష మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి ఐదు గంటల వరకు రెండవ సెషన్ పరీక్షలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. పరీక్ష సమ యాని కి గంట ముందు అభ్యర్థులను లోపలికి అనుమ తించనున్నట్లు తెలి పారు. ప్రశాంతగా పరీక్షలు జరిగేలా అభ్యర్థులు నిర్వహణ సిబ్బందికి సహకరించాలన్నారు. నిర్వహణకు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష సమయాలలో అభ్య ర్థుల కు అనుకూలంగా ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం 20వ వార్డులో సీసీ రోడ్లకు సంబంధించిన పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో మంజూరైన నిధుల ద్వారా పనులు చేపడుతున్నామని, ప్రతి వార్డులో సీసీ రోడ్లు వేయడానికి నిధులను సమకూర్చుతున్నామన్నారు. కేసీఆర్ కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని పలు వార్డులో సీసీ రోడ్లు పూర్తి చేశామన్నారు. మరికొన్ని చోట్ల సీసీ రోడ్లు అవసరం ఉన్నాయని దీంతో అధికారం కోల్పోవడంతో ఇబ్బందిగా మారిందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ పనులపై దృష్టి పెట్టి పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాలను సమకూర్చిన ఘనత కౌన్సిలర్ గోపాల్ రెడ్డికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గోల్కొండ నరసయ్య, కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డి, భారాస సీనియర్ నాయకురాలు వంటేరు ఉమా రెడ్డి, వార్డు అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పిల్లలందరికి నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలి

- ఎంపీపీ గజ్జల సాయిలు, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

19 సంవత్సరాలలోపు చిన్నారులందరికీ నులిపురుగు నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ గజ్జల సాయిలు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు ,వైద్యాధికారిణి సమీనా సుల్తానా అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ నులిపురుగు నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రక్తహీనత వ్యాధి ఏర్పడకుండా ఉండడంతో పాటు నూలిపురుగుల నివారణకు మాత్రలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పాటు చిన్నారులను గుర్తించి నులిపురుగు నివారణ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, ఎంపీటీసీ నర్సింలు, ఎస్ఓ స్వర్ణలత పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణి



నవతెలంగాణ-వర్గల్

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల వైద్య అధికారిని డాక్టర్ హరిత మాట్లాడుతూ ఆరు నెలలకి ఒక్కసారి నులిపురుగులు నివారణ మాత్రలు వేసుకోవాలని విద్యార్థులకు అవగాహనా కల్పించారు. నులిపురుగులు ఉండడం వలన బుద్ధిమాంద్యం ఏర్పడుతుందని తెలిపారు. విద్యార్థులకు జెడ్పిటీసీ బాలమల్లు యాదవ్ మాత్రలను అందజేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ గౌడ్, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తపై కాంగ్రెస్ పార్టీ వేటు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన మ్యాకల నాగరాజు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల పిర్యాదు మేరకు వేటు వేస్తున్నట్టు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి తెలిపారు. ఇటీవల ఎంపీ ఎన్నికల సమయంలో మ్యాకల నాగరాజు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

- మున్సిపల్ చైర్ పర్సన్



నవ తెలంగాణ- సిద్దిపేట

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 23, 24 వార్డులలో, అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, 23వ వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1 సంవత్సరం వయస్సు నుంచి 19 సంవత్సరాల వయస్సుగల పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ శ్రీవాణి, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని భారాస పార్టీ యువ నాయకులు సామల సాయిప్రేమ్ , గుడికందుల నరేష్, భూక్య భిక్షపతి నాయక్, సందులపురం దుర్గాప్రసాద్‌లు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అనేక అమలుకాని హామీలను ఇచ్చి, గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మరచిపోయిందన్నారు. వెంటనే 10వ తరగతి పాస్ అయిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.10 వేలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మక్క, సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా ప్రతి గూడెం , తండాలకు ప్రతీ ఏటా ఇస్తానన్న రూ.25లక్షలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సహాయాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కూక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన కోణమైన లింగం అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మర్కూక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు ఆయనతో పాటు జుట్టు సుధాకర్, బోయిని లక్ష్మణ్, బాలస్వామి,శ్రీనివాస్ తదితరులున్నారు.

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్లు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్లలో గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. రామచంద్రాపురంలోని మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ పుష్ప నగేష్ పాల్గొని నులి నివారణ మందులను విద్యార్థులకు అందించారు. భారతీనగర్ డివిజన్లోని బొంబాయి కాలనీ అంగన్వాడి కేంద్రంలో భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి విద్యార్థులకు మందులను స్వయంగా వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత విద్యతో పాటు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బీద బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలే ఎక్కువగా ఉంటారని, వారందరూ ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో నులి మాత్రలను వేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఈ మాత్రలు ఉపయోగపడతాయని అన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మరియు అంగన్వాడి పిల్లలకు ఆల్బేన్డో జోల్ మాత్రలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాథోడ్, డాక్టర్ కల్పన, భాస్కర్ రెడ్డి పాఠశాల హెడ్మాస్టర్ శ్రీలత, అంగన్వాడి టీచర్ పద్మ, యమున, సర్కిల్ యూత్ ప్రెసిడెంట్ నరసింహ పాల్గొన్నారు.

రాత్రి 12 వరకే హోటళ్లు నడపాలి

- డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ- జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంతో పాటు జాతీయ రహదారి 65కు ఇరువైపుల నిర్వహిస్తున్న హోటల్స్, ధాబాల యజమానులు రాత్రి 12 గంటల వరకు మాత్రమే తమ వ్యాపారాలు నిర్వహించు కోవాలని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన హోటల్ వ్యాపారవేత్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నేరాలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను ఎవరైనా వ్యతిరేకిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజు, ఎస్సై శ్రీ నివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌సీసీ అధికారుల బదిలీలలో నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో ఎన్‌సీసీ అధికారుల బదిలీల్లో ప్రభుత్వ ఉత్తర్వులు 5 లోని మార్గదర్శకాలను పాటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా జిల్లా విద్యా శాఖాధికారిని కోరారు. ఒక ఎన్‌సీసీ అధికారి ఒక పాఠశాలలో 8 సంవత్సరాలు పూర్తి అయితే మరొక పాఠశాలలో ఎన్‌సీసీ యూనిట్ ఉండి, అభ్యర్థి సబ్జెక్టు ఖాళీ ఉన్నట్లయితే అట్టి పాఠశాలకు బదిలీ చేయవచ్చు. ఎన్‌సీసీ అధికారులను ఒక ఎన్‌సీసీ యూనిట్ ఉన్న పాఠశాల నుండి మరో ఎన్‌సీసీ యూనిట్ ఉండి, సబ్జెక్టు ఖాళీగా ఉన్న పాఠశాలకు మాత్రమే బదిలీ చేయాలి. ఒక వేళ ఎన్‌సీసీ యూనిట్ ఉన్న పాఠశాలలో సంబంధిత సబ్జెక్టు ఖాళీగా లేకుంటే బదిలీ అవకాశం ఉండదు. కావునా ప్రభుత్వ ఉత్తర్వులలోని మార్గదర్శకాలను అనుసరిస్తూ ఎన్‌సీసీ అధికారులను బదిలీ చేయాలని టిపీటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కోరింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, పాండురంగారెడ్డి, విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శి దుర్గం నర్సింలు, గోవింద్ పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన పారిశుధ్యం

- దుర్గంధంలో అంగడికిష్టాపూర్
- నెల రోజులుగా తిరగని చెత్త ట్రాక్టరు
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి
- రోడ్ల పైనే చెత్త,మురుగు నీరు



నవతెలంగాణ-మర్కూక్

మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామం గతంలో ఆదర్శ గ్రామంగా గుర్తింపు తెచ్చుకుంది. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడంతో అంగడికిష్టాపూర్ గ్రామం ప్రస్తుతం దుర్గంధంలో కొట్టుమిట్టాడుతూ, దీనావస్థకు చేరింది. గ్రామంలోని పలు వీధుల్లో మురుగు కాల్వల్లోని మురుగును నెలలు గడుస్తున్న శుభ్రం చేయకపోవడంతో, చెత్తతో మురుగు కాల్వలు నిండి గ్రామంలో దుర్గంధం వెదజల్లుతుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలు సార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. నెలలు గడుస్తున్న చెత్త ట్రాక్టరులో చెత్త వేసి ఓ మూలనా నిరుపయోగంగా పడేశారు. వర్షాలకు ట్రాక్టరులో చెత్త అలానే ఉండటంతో చెత్త కుళ్ళిపోయి ఆ కాలనీ మొత్తం దుర్గంధం వాసన వెదజల్లుతూ ట్రాక్టరు తుప్పు పట్టేపరిస్థితి దాపురించినా ఆ వైపు చూసే అధికారి కరువయ్యారు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలల ప్రహరి గోడ పక్కనే మురికి కాలువ నిర్మించారు. కాలువలో చెత్తా చెదారం చేరి మురికి కూపంగా తయారైంది. విద్యార్థులు మధ్యాహ్నం భోజన చేసే సమయంలో వాసన వెదజల్లుతూ అసౌకర్యంగా మారింది. గ్రామంలోని పలు వీధుల్లో విద్యుత్ దీపాలు లేక చీకట్లో మగ్గుతున్నారు. గ్రామాన్ని అసలు ఎవరూ పట్టించు కోవడం లేదని, గ్రామాన్ని గ్రామ సమస్యలను గాలికి వదిలేశారని వాపోతున్నారు. జిల్లాలో ఆదర్శ గ్రామంగా నిలిచిన తమ గ్రామాన్ని ఇప్పుడు కనీసం మురుగు కాల్వలు కూడా శుభ్రం చేసే పరిస్థితి లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. వెంటనే మురుగు కాల్వలను శుభ్రం చేసి, తమకు దుర్గంధం నుంచి విముక్తి కలిగించాలని అధికారులు కోరుతున్నారు. ఈ విషయమై 'నవ తెలంగాణ' పంచాయతీ కార్యదర్శిని చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

సమస్యను పరిష్కారిస్తాం



అంగడికిష్టాపూర్ గ్రామంలో మురుగు సమస్య మా దృష్టికి వచ్చింది. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం. ఈ విషయమై సంబంధిత పంచాయతీ కార్యదర్శికి మోమో ఇచ్చి వివరణ కోరాం.

ఎంపిడివో అప్జలుద్దీన్

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్





నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహించే హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మరియు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం సంబంధిత అధికారులు, ఫ్లయింగ్ స్క్వార్డ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి 29వ తేది వరకు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్ష, జూన్ 30వ తేదీ నుంచి జూలై 4వ తేది వరకు పూర్తిగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష రోజు రెండు సెక్షన్ల వారిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ 3296 మంది, డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ 1250 మంది అభ్యర్థులు 2సెంటర్‌లలో పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష అయినందున ప్రతి కంప్యూటర్‌లో ఒక్క రోజు ముందు మాక్ టేస్ట్ నిర్వహించాలన్నారు. సెంటర్లలో సీసీ కెమెరాల ఫిట్టింగ్, సరిపడా ఫర్నిచర్, టాయ్‌లెట్స్, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ ఇలా ప్రతిది చెక్ చేయాలన్నారు. పవర్ కట్ లేకుండా జూన్ 23 నుండి జూలై 4వరకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. కంప్యూటర్‌లో పరీక్ష రాస్తున్నందున అనుకొని విపత్తులు ఎదురైన పవర్ కట్ కాకుండా జనరేటర్ల ఏర్పాటు తప్పనిసరిగా ఉండాలన్నారు. అభ్యర్థులను పూర్తిగా తనిఖీ చేశాకే సెంటర్ లోపలకి అనుమతిస్తామన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష సెంటర్‌కు చేరే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు, సెంటర్లలో హెల్త్ డెస్క్‌తో పాటు ఆశా, ఎఎన్ఎంను ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలిపారు. పరీక్ష సెంటర్ల చుట్టూ 144 సెక్షన్ అమలు చేసి చుట్టూ జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(ఏఆర్) సుభాష్ చంద్రబోస్, ఆయా సెంటర్ కళాశాల ప్రిన్సిపల్ విపి రాజు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సంస్కృతి దీక్ష యజ్ఞం



నవతెలంగాణ-తొగుట

సనాతన ధర్మంలోకి మీరు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గురువారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో సంస్కృతి దీక్ష యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో 27 కుటుంబాలు 105 మంది హిందూధర్మం నుంచి క్రైస్తవ మతంలోకి వెళ్ళినవారు తిరిగి హిందూధర్మాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి (భాగ్యనగర్, రాయలసీమ ఆంధ్ర) గుమ్మాల సత్యం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్ నరసింహమూర్తి, తెలంగాణ రాష్ట్ర సామాజిక సమరసత ప్రముఖ్, విశ్వహిందూ పరిషత్ ధనుంజయ, ధర్మ ప్రసాప్రసార్ తెలంగాణ రాష్ట్ర ప్రముఖ్ వెంకటేష్ జాదవ్, మెదక్ కార్యదర్శి గ్యాదరి రాజారాం, విశ్వహిందూ పరిషత్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సత్యం, జి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ధనుంజయ మాట్లాడుతూ సనాతన ధర్మంలోకి మీరు రావడం చాలా సంతోషం ధర్మరక్షణకు మనమందరం ముందుండాలన్నారు. ఈ భూమిలో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, బ్రహ్మంగారు, కంచర్ల గోపన్న, జన్మించారన్నారు. ఇలాంటి గొప్ప గొప్ప మహానుభావులు పుట్టిన భూమిలు మనం పుట్టామని, మనం ధర్మాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చిక్కుడు చంద్రం తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లెంగల సాయికుమార్ ముదిరాజ్, పోచబోయిన స్వామి, చిక్కుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు కల్పించడమే మంత్రి పొన్నం ప్రభాకర్ లక్ష్యం

- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవేని రాకేష్ యాదవ్, హుస్నాబాద్ నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు సనత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24న హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో హుస్నాబాద్ శాసన సభ్యులు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అక్కన్నపేట టౌన్ ప్రెసిడెంట్ రాజు, ఉపాధ్యక్షుడు రమేష్ నాయక్, జనరల్ సెక్రటరీ త్రిమూర్తి, చొక్కం గణేష్, రాజు నాయక్, నాగరాజు, రాజు, అర్జున్ నాయక్, అనిల్, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

జాబ్ మేళకు తరలిరావాలి

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలయ్య.

హుస్నాబాద్ తిరుమల గార్డెన్‌లో ఈనెల 24న నిర్వహించే జాబ్ మేళాకు అక్కన్నపేట మండల నిరుద్యోగులు భారీగా తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలని తెలిపారు.

ట్రైనీ ఉద్యాన అధికారులకు ఆయిల్ పామ్‌పై శిక్షణ



నవతెలంగాణ-మర్కూక్

తెలంగాణ ప్రభుత్వం చెందిన ఈ మధ్యకాలంలో ఎంపికైన ఉద్యాన అధికారులకు ఆయిల్ పామ్ నర్సరీ సాగు, డ్రిప్పు నిర్వహణపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండల కేంద్రమైన మర్కూక్ గ్రామంలోని రైతు జీవన్ రెడ్డి పొలం అయిల్ పామ్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి సువర్ణ మాట్లాడుతూ రైతులు అరుగాలం శ్రమించి ఆదాయం కోసం ఆరు నెలలైనా వేచి చూడాలన్నారు. కొన్నిసార్లు పంట చేతికందే సమయంలో అకాల వర్షాలు కురిసి రైతాంగం నష్టపోతోందని. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి నెలా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయితే రైతుకు కలిగే సంతోషమే వేరన్నారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో ఆశించిన ఆదాయం చేతికి వస్తోందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రిప్ ద్వారా నీటితో పాటు ఎరువులను ఎలా వాడాలో తెలియజేశారు. ఎరువుల వినియోగం సామర్థ్యం 90 నుంచి 95 శాతం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారి శంకర్ , ఉద్యాన అధికారి సౌమ్య , విస్తరణ అధికారులు రజినీ కాంత్, విష్ణు వర్ధన్ , రైతులు, పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ఆల్బెండజోల్ మాత్రలు

- గట్ల మల్యాల వైద్యాధికారి డాక్టర్ అంజలి రెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెంచేందుకు ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో దోహదపడతాయని గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అంజలి రెడ్డి అన్నారు. మండలంలోని గట్ల మల్యాలలో గురువారం మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో అంగన్వాడీ సెంటర్ లో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మండలంలో 6696 మంది పిల్లలను గుర్తించి, 5742 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3251 మంది పిల్లలను గుర్తించగా 2650 మందికి మాత్రలు పంపిణీ చేశామన్నారు. అలాగే రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3445 మందిని గుర్తించి 3092 మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట హెచ్ఈఓ స్వామి, ఎంఎల్ హెచ్ పి శివ కిషోర్ రెడ్డి, గట్ల మల్యాల పీహెచ్ఎన్ జయమ్మ, సూపర్వైజర్ పద్మాబాయి, ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులను వేధిస్తున్న అధ్యాపకులు



నవతెలంగాణ-ములుగు

ములుగులో ఆర్‌వీఎం మెడికల్ కాలేజీలో అధ్యాపకులు విద్యార్థులను వేధించడాన్ని ధర్మ స్టూడెంట్స్ యూనియన్ డీఎస్‌యూ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ లింగాల సురేష్ తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల మొబైల్స్ తీసుకొని వారి డాటా చెక్ చేస్తూ, మానసికంగా వేధించడం సరికాదన్నారు. రాజకీయ అండదండలతో నడిచే ప్రైవేట్ కాలేజీ ఆగడాలు విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు ప్రాణాలకు యమగండంగా మారాయన్నారు. ఇప్పటికైనా స్పందించి జిల్లా విద్యా ఉన్నత అధికారులు విద్యార్థులకు న్యాయం జరిగేలా, చూడాలన్నారు. ఆర్‌వీఎం మెడికల్ కాలేజీ అనుమతులు రద్దు చేయాలి.

రైతులకు రుణమాఫీ ఎప్పుడు?



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 8 నెలలు గడుస్తున్నా రైతులకు రుణమాఫీ ఇవ్వలేదని మండల రైతు సమన్వయ సమితి నాయకులు, మాజీ సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మాటలు చెప్పడం తప్ప చేతల్లో చూపించడం లేదన్నారు. రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణమాఫీ విషయాలను సీఎం మర్చిపోయినట్లున్నారన్నారు. రైతులకు రుణమాఫీ, ఆసరా పెన్షన్, సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ల విద్యుత్ సరఫరా ఏమైందన్నారు. మరోపక్క విద్యుత్ కోతలు విధిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు

- ఎమ్మెల్సీ డాక్టర్. యాదవ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ ప్రజ్ఞాపూర్ హైస్కూల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కడుపులో నులిపురుగులు ఉండడం వలన సరైన ఆకలి కాక తిన్న ఆహారం సరిపోక వారికి చదువుపై శ్రద్ధ అనారోగ్య లక్షణాలు వస్తాయన్నారు. పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గుప్తా, జెడ్పిటీసీ పంగ మల్లేశం, స్థానిక కౌన్సిలర్ శివ, కమిషనర్ గోల్కొండ నర్సయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బల్బెర్ సింగ్, కాశీం సీహెచ్ఓ అనిత, సూపర్వైజర్ స్థానిక ఏఎన్ఎం సుజాత, దేవసాని వాసుదేవ్, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఫీల్డ్ వర్కర్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు రాణి సుల్తానా రజిత, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, అంగన్వాడి సూపర్వైజర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగ అక్షరాల రూపంలో విద్యార్థుల ప్రదర్శన



నవతెలంగాణ-సిద్దిపేట

జపాన్ కరాటే షోటోకన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరాటే చిన్నారులు యోగ (వై ఓ జీ ఏ) ఇంగ్లీష్ అక్షరాల రూపంలో నిల్చుండి ప్రదర్శించారు. ఈ సందర్భంగా జోనల్ చీఫ్ మాస్టర్ భాగ్యరాజ్ మాట్లాడుతూ యోగాసనాలు శరీరక దృఢత్వానికి శక్తిని పెంచడానికి సహకరిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగాసనాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీకి ఫ్యాన్ల వితరణ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం, రామవరం గ్రామంలోని రెండు అంగన్వాడీ సెంటర్ల లో ఫ్యాన్లు లేక చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ దృష్టికి బుధవారం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన రూ:10వేల ఖర్చుతో 2 ఫ్యాన్లు, ఒక్క ట్యూబ్ లైట్ ను గురువారం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ గజ్జెల రాజమణి, తాటిపల్లి అనిత మాట్లాడుతూ... అడగగానే స్పందించి సొంత ఖర్చులతో అంగన్వాడీ పాఠశాలలో, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయించిన ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల నర్సింహులు, పొన్న గంగాధర్, పబ్బోజు సంపత్, లింగాల చందు, టిల్లు, పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రల పంపిణీ



నవతెలంగాణ-జగదేవపూర్

పట్టణంలోని కస్తూరిబా విద్యాలయంలో, సెయింట్ వినిసెంట్ హైస్కూల్ అలిరాజపేటలో జగదేవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి సత్యప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం ఎంపీపీ బాలేశంగౌడ్ అల్బెండాజోలు మాత్రలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ యాదగిరి, ఎంపీఓ శ్రీనివాస వర్మ , జగదేవ్‌పూర్ పిహెచ్ సి సిహెచ్ఓ శ్రీమతి , ఆరోగ్య కార్యకర్తలు జితెందర్ రెడ్డి , రజని కుమారి ,దీవెన పాటశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమ మహేశ్వరి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ఆశా కార్యకర్తలు స్వరూప ,నిర్మల, డి.కవిత, కే. కవిత పాల్గోన్నారు.

భేల్ ఫైనాన్స్ డైరెక్టర్‌గా రాజేష్ కుమార్ ద్వివేది



నవతెలంగాణ-రామచంద్రాపురం

మహారత్న కంపెనీలలో ఒకటైన భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ పరిశ్రమ ఫైనాన్స్ డైరెక్టర్‌గా రాజేష్ కుమార్ ద్వివేది నియమితులయ్యారు. భేల్ జనరల్ మేనేజర్ అండ్ హెడ్ కార్పొరేట్ ఫైనాన్స్‌గా ఉన్న రాజేష్ కుమార్ ద్వివేదిని ఫైనాన్స్ డైరెక్టర్గా నియమించారు. ద్వివేది 1992లో భేల్ సంస్థలో ఎగ్జిక్యూటివ్ ట్రైనీ ఫైనాన్స్‌గా చేరి వ్యాపార వ్యూహాల తయారీ, విద్యుత్ రంగంలో 32 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన వ్యక్తి. భేల్ సంస్థతో పాటు 2022 సంవత్సరం నుండి రాంచీలోని హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో ఫైనాన్స్ డైరెక్టర్గా అదనపు బాధ్యతలను చూస్తున్నారు. ద్వివేది ఆర్థిక విధానాలు, చతురత, వ్యాపార నైపుణ్యంతో భేల్ సంస్థను మంచి స్థాయిని పెంచేందుకు ఎంతో కృషి చేశారు. ఫైనాన్స్ డైరెక్టర్ బాధ్యతలతో భేల్ సంస్థ మరింత పురోగతిని పెంచగలరని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పంట నమోదు తప్పనిసరి

- మండల వ్యవసాయ అధికారి వెంకటేష్



నవతెలంగాణ- ఝరాసంగం

వానాకాలంలో సాగు చేస్తున్న పంటలను రైతులు తప్పని సరిగా పంటలను క్లస్టర్ల వారిగా వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని జీర్లపల్లి దేవరంపల్లి బర్దిపూర్ కృష్ణాపూర్ కుప్పనగర్ నర్సాపూర్ ఏడాకులపల్లి గ్రామాలలో పంట నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు ప్రకారంగానే కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకోవడానికి వీలుగా ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా పత్తి సాగు చేస్తున్న రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సుకుమార్, వినోద్ కుమార్, హరికృష్ణ, సంపత్ కుమార్, రేణుక శివప్రియ జ్ఞానం భారతి రైతులు పాల్గొన్నారు.

నులిపురుగులనివారణ మాత్రల పంపిణీ



నవతెలంగాణ-రాయపోల్, దౌల్తాబాద్: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి వ్యాధి నిర్మూలనకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా అధికారులు డిపిఎంవో కృపాల దేవి, దౌల్తాబాద్ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. గురువారం రాయపోల్, దౌల్తాబాద్ మండలాలో నులిపురుగుల నివారణకు విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు వాడటం వలన బాలబాలికలు రక్తహీనత, కడుపునొప్పి నుంచి కాపాడగలుగుతామని, అలాగే వారి ఎదుగుదలకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు నిత్యం తీసుకునే ఆహారంలో సగభాగం ఈ నులిపురుగుల తీసుకుంటాయని, వాటి ద్వారా పిల్లలు అస్వస్థతకు గురవుతారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, మనమందరం ఆరోగ్యంగా ఉంటే ఏ పనైనా చేయగలమన్నారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా మాత్రలు తీసుకోవా లని సూచించారు. జిల్లా ఇన్చార్జ్ డిపిహెచ్ఎన్ఓ మాణిక్యం, వడ్డేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యా యులు వేణ ు,విద్యాసాగర్, సురేఖ, జీనత్, ఏఎ న్ఎం చంద్రకళ, ఆశా కార్యకర్తలు రేణుక , బా లమణి, సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ గదికి తాళంరి



నవతెలంగాణ -నంగునూరు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో పాఠశాల భవనం నిర్మించగా దానికి ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైనా నంగునూరు మండలం నర్మెట పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ మాంకాల నర్సింలు తరగతి గదికి గురువారం తాళం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చైర్మెన్ గా ఉన్న సమయంలో రెండు తరగతి గదుల నిర్మాణం కోసం 19 లక్షలు మంజూరు కాగా గదుల నిర్మాణం పూర్తి కాగానే 15 లక్షలు అధికారులు మెజర్మెంట్ చేశారని ఇందులో తనకు సుమారు 6 లక్షల వరకు బిల్లులు రాగా మిగిలిన 9 లక్షలు పెండింగ్ లో పెట్టారని ఆరోపించారు. తాను అక్కడ ఇక్కడ అప్పులు తెచ్చి గదులు నిర్మించినప్పటికీ సంవత్సరం గడుస్తున్న తనకు బిల్లు రాకపోవడంతో గదులకు తాళం వేసి నట్లు వివరించాడు. అధికారులు వెం టనే స్పందించి తనకు బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిచో తాళం వేస్తానని హెచ్చరిం చాడు.

వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



నవ తెలంగాణ - కొండపాక

వ్యక్తిగత పరిశుభ్రతతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం కొండపాక మోడల్ స్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. 1-19 వయసు గల పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రను తప్పనిసరిగా తీసుకోవడం ద్వారా శరీరంలో ఉన్న పరాన జీవులైన నులిపురుగులు నిర్మూలించబడతాయన్నారు. నులిపురుగుల వలన ఏర్పడే అనారోగ్య సమస్యల నుంచి పిల్లలు రక్షించబడతారని దానితో పిల్లల్లో శారీరక ఎదుగుదల, మానసిక ఎదుగుదల, రక్తహీనత పోషకాహార లోపం నివారించబడి చదువులో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించిన మేరకు 2,38,559 పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను అందించనున్నట్లు తెలిపారు. ప్రజలందరి సహకారంతో సిద్ధిపేట జిల్లాను రక్తహీనత రహిత జిల్లాగా మార్చవచ్చన్నారు. ఒకవేళ ఎవరైనా పిల్లలు ఈరోజు మాత్ర తీసుకోని యెడల మళ్లీ మాపప్ డే 27న రోజున అందించబడతాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ రాణి మాట్లాడుతూ..... నులిపురుగుల నివారణలో వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమైనదని పిల్లలు ఆరు బయట ఆడుకున్నప్పుడు పాదరక్షలు ధరించాలని, భోజనం చేసే ముందు, మల విసర్జన ద్వారా చేతులను శుభ్రం చేసుకోవాలని ఆహార పదార్థాల పైన మూతలు ఉంచాలని ,మల మలవిసర్జనకు తప్పనిసరిగా మరుగుదొడ్డిని వాడాలని, పిల్లలు గోర్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలని పిల్లలకు అవగాహన కలిగించారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ లు డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ శ్రీనివాస్ ,ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి, మండల పరిషత్ అధ్యక్షులు అనసూయ కనక రాములు , ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వన్సీసా, ఏఓ రవీందర్ రెడ్డి , హెచ్ ఈ సత్యనారాయణ ,సీసీ డేనియల్ , మోడల్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు, కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

విద్య జ్యోతుల పథకం ఎక్కడ



- కో ఆర్డినేటర్ తప్పేట పర్శరాములు.

నవతెలంగాణ -నంగునూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ సాధించిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పదివేల రూపాయలు ఇస్తానన్న విద్యా జ్యోతుల పథకం అమలయ్యేనానని నంగునూరు మండల బీఆర్ఎస్వీ కో ఆర్డినేటర్ తప్పేట పర్శరాములు ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు ఎస్సీ ఎస్టీ విద్యార్థుల్ని ప్రోత్సహిత చేస్తామని విద్యా జ్యోతుల పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. అయినా కూడా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పదో తరగతి విద్యార్థుల ఫలితాలు కూడా రావడం జరిగిందని అయినా కూడా పేద దళిత విద్యార్థుల్ని రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేపటి భవిష్యత్తు రేపటి తరానికి మార్గదర్శకులు విద్యార్థి మోసం చేయడం అంటే మనల్ని మనం మోసం చేసుకోవడమేనన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రారంభమై నేటికి వారం రోజులు గడుస్తున్న పాఠ్యపుస్తకాలు విద్యార్థులకి సరిగా అందడం లేదన్నారు.6 నుంచి 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరికీ తెలంగాణ తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో ఉందని సాకుతో విద్యార్థులకు ఇచ్చిన పుస్తకాలు మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో తీసుకోవడం జరిగిందని చెప్పారు. విద్యా జ్యోతి పథకాన్నిఅమలు చేయాలని పిలుపునిచ్చారు.అలాగే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

పచ్చిరొట్ట సాగుతో నేల సారవంతం



నవతెలంగాణ-కొండపాక

జూన్ 20 పచ్చి రొట్ట పంట సాగుతో నేల సారవంతవ ువుతుందని వ్యవసాయ శాఖ గజ్వేల్ డివిజన్ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. గురువారం కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో రైతులు సాగు చేసిన జీలుగా పచ్చిరొట్ట పంటను పరిశీలించారు. జీలుగతో సారవంతం కావడంతో పంటల దిగుబడి పెరుగుతుం దన్నారు.అలాగే నత్రజని పోషకం నేరుగా మొక్కకు చేకూరుతుందన్నారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారిని ప్రియదర్శిని, ఏఈఓ రమ్యశ్రీ, రైతులు ఉన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

నవతెలంగాణ - కొండపాక

కొండపాక మండలం వెలికట్ట క్రాస్‌రోడ్ వద్ద గల రైతు ఆగ్రోస్ ఎరువుల దుకాణాన్ని వ్యవసాయ శాఖ అధికారులు విజిలెన్స్ అధికార ులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. గజ్వేల్ వ్యవసాయ శాఖ ఏడిఏ బాబు నా యక్ ఏవో ప్రియదర్శిని విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. బిల్లులను రిక ార్డులను చూశారు. నకిలీ విత్తనాలు వ్యతిరేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మూడో రోజు కొనసాగిన పల్లె కవిత నిరసన దీక్ష



నవతెలంగాణ-దుబ్బాక

నియో జకవర్గ పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరం పల్లిలో కొనసాగ ుతున్న పల్లె కవిత నిరసన దీక్ష మూడో రోజుకు చేరింది.ఈ దీక్షను గురువారం సిద్దిపేట ఏసీపీ మధు సందర్శించ ారు.బాధితురాలు కవిత, వారి కుటుంబ సభ్యులతో ఏసీపీ మధు మాట్లాడి సమస్య వివరాలను అడిగి తెలుసుకున్నా రు.బాధితురాలికి పోలీస్ శాఖ తరపున న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ క్రమంలో పల్లె కవిత కుటుంబ సభ్యులు దుబ్బాక సీఐ శ్రీనివాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఐ వల్లే బాధితురాలికి న్యాయం జరగడం లేదన కవిత తరఫున బంధువులు ఆరోపించారు.ఓ దశలో ఆయనను అడ్డుకోవడానికి ప్రయత్నించా రు.దీంతో ఏసీపీ మధు జోక్యం చేసుకొని బాధితురాలికి పోలీస్ శాఖ తరపున న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.పల్లె శ్రీకాంత్ బంధువులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చేస్తామని ధీమా కల్పించారు.ఈ విషయమై ఏసీపీ మధును వివరణ కోరగా…పల్లె శ్రీకాంత్ గత మూడు రోజులుగా అజ్ఞాతంలో ఉన్నాడని ,బాధితురాలు కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని తెలిపారు.పల్లె శ్రీకాంత్,ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి బాధితురాలికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు.ఆయన వెంట దుబ్బాక సీఐ పీ.శ్రీనివాస్,ఎస్ ఐ వీ.గంగరాజు,కూడవెళ్లి దేవాలయ మాజీ చైర్మన్ పూజారి చంద్రం,మాజీ ఎంపీటీసీ బండారి స్వామి,దశరథ్ కుమార్,బీజేపీ నాయకు లు నవీన్, పలువురున్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం. సందర్భంగా మద్దూరు, మండలంలోని, లద్నూరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని. పాఠశాలల్లోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు డాక్టర్లు సుధీర్‌రాజ్, స్టువర్సన్, తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాల ని వారు తెలిపారు. విద్యార్థులకు నులిపురుగులపై అవగాహన కల్పిం చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

పథకాల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బండిపెల్లి సతీశ్

నవతెలంగాణ-బెజ్జంకి

పథకాలు అమల్లో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండిపెల్లి సతీశ్ గురువారం ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ఆరంభమైన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నగదు జమ చేయకపోవడం, ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం ఇవ్వకుండా గత ప్రభుత్వం విధంగానే కల్యాణ లక్ష్మీ అందించడం,పాఠశాలలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పుస్తకాల పంపిణి చేయకపోవడం, రాష్ట్రంలో అత్యంత కీలకమైన విద్యా మంత్రిత్వ శాఖను నియమించకపోవడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతున్నాయని సతీశ్ ఆరోపించారు.ఆరు గ్యారంటీల అమలుతో పాటు ఇచ్చిన హామిలను చిత్తశుద్ధితో ప్రభుత్వం అమలు చేయాలని సతీశ్ కోరారు.

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఎద్దు మృత్యువాత



నవ తెలంగాణ - మిరుదొడి

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ ఎద్దు మృతి చెందిన ఘటన అల్వాల గ్రామ ంలో చోటుచేసుకుంది. గ్రామానికి కనకయ్య రోజు మాదిరిగా వ్యవసాయ పొలానికి ఎద్దును తీసుకెళ్లడం జరిగింది అన్నారు. వ్యవసాయ పొలం వద్ద ఉన్న టువంటి ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎద్దు విద్యుత్ ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. ప్రమాదంలో సుమారు 80000 వరకు నష్టం వాటిలిందని బాధితులు కనుకయ్య వాపోయారు. ప్రభుత్వం తమకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వేడుకున్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకూడదు



నవతెలంగాణ-సిద్దిపేట

అత్యవసర పరిస్థితుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, నిర్లక్ష్యం ఎక్కడ వహించొద్దని108 మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, సిద్దిపేట జిల్లా మేనేజర్ వెంకటేష్ లు 108 సిబ్బందికి సూచించారు. గురువారం అకస్మాత్తుగా 108 వెహికల్స్ తనిఖీ చేశారు. స్థానిక పైలేట్స్ కు మరియు ఈఎమ్‌టీ లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 108, 102 సిబ్బంది ఉన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లను మూసివేయాలి



- విద్యాధికారుల చర్యలు శూన్యం.
- పాఠశాల స్టోర్స్ ఎదుట డివైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ సంఘాల ధర్నా
- శ్రీ చైతన్య, మొంటోశ్రీ స్కూల్స్ ల పాఠ్యపుస్తకాలు సీజ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తున్న పాఠశాలలను మూసివేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గూగులోత్ శివరాజ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్, మొంటోశ్రీ స్కూల్సలలో పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తున్నా పాఠ్యపుస్తకాలను పట్టుకుని స్టోర్స్ ముందు డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న విద్యాధికారులు అక్కడికి చేరుకుని తనిఖీలు నిర్వహి ంచారు. పుస్తకాల అమ్మకాలలో బిల్లులు సక్రమంగా లేకపోవడంతో పాటు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల సిరీస్‌ను కాకుండా తమ స్వతహాగా ముద్రించిన శ్రీ చైతన్య స్కూల్ ,మొంటోశ్రీ స్కూల్స్ పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న స్టోర్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివరాజ్ మాట్లాడుతూ హుస్నా బాద్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్స్ ,మొంటో శ్రీ స్కూల్స్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న విద్యాధి.కారులు పట్టించుకో వడం లేదన్నారు. నిబంధనలు పాటించని ఆయా స్కూల్‌లను తక్షణమే మూసివే యాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా విద్యను వ్యాపారమే ధ్యేయంగా ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు చేస్తున్నాయన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో టై, బెల్టులు, స్కూల్ యూనిఫామ్‌లు ఎక్కడ దొరకని పాఠ్యపుస్తకాలను స్కూల్ యాజమాన్యాలు స్వతహాగా ముద్రించి ఆయా స్కూళ్లలో అమ్ముతున్నారని ఆరోపించారు. 1,వ తరగతి పాఠ్య పుస్తకాలుకు రూ . 3వేలు అమ్ముతున్నారని అన్నారు.అడ్మిషన్లు ఫిజుల పేరుతో ఒక్క విద్యార్థి నుండి రూ 2వేల నుంచి రూ. 5వేల వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. దీంతో పేద కుటుంబాల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జీవోలను 1,42, లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్స్ పైన తనిఖీలు చేయకుండా, పాటించుకోకుండా ప్రైవేట్ స్కూళ్లకు తొత్తులుగా మారారని విమర్శించారు.తక్షణమే అధికారులు స్కూళ్లలో తనిఖీలు చేయాలని లేని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాలు స్కూళ్ల ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజునాయక్. నాయకులు రవీందర్, సంపత్ ,అరవింద్ ఠాకూర్,సాయి, చరణ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు పరిశుభ్రతను మెరుగుపరచుకోవాలి



- విద్యార్థులకు నులిపురుగుల మందుల పంపిణీ
- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చునని, విద్యార్థులు పరిశుభ్రతను మెరుగు పరచుకోవలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా విద్యార్థులకు నులిపురుగుల మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజిత మాట్లాడుతూ శరీరంలోని పేగుల్లో చేరిన నులిప ురుగులకు ఒక్క ఆల్‌బెండజోల్ మాత్రతో చెక్ పెట్టవచ్చని సూచించారు. పిల్లల్లో ఎక్కువగా నులిపురుగులు ఉంటా యని, నులిపురుగుల వల్ల రక్తహీనత, నీరసం, కడుపులోనొప్పి కలగడమే కాకుండా విద్యార్థులు చదువులో వెనుకబడిపోయే అవకాశం ఉందన్నారు. రెండు స ంవత్ ్సరాల నుండి 18 సంవత్ ్సరాలు కలిగిన యువతీ యువకులు ఆల్‌బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగులను నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత , కమిషనర్ మల్లికార్జున్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ నికిత తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కిరాయి వేలం



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో వారసంత, గ్రామపంచాయతీ పాత భవనముల సముదాయాన్ని ఈ నెల 27న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వేలం వేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి దెవేందర్ రాథోడ్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట ్లాడుతూ. ఈ నెల 27న అంగడి వేలంతో పాటు, గ్రామపంచాయతీ 3 పాత భవనాల షెటర్లను కిరాయికి ఇచ్చేందుకు వేలం నిర్వహిస్తామన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయి లు ఉండరాదని సూచించారు. అలాగే రూ. 50 వేల డీడీ లేదా నగదుతో ముందుగా గ్రామప ంచాయతీలో సమర్పించాలని సూచిం చారు. వేలంలో దక్కించుకు న్నవారు నాలుగవ వంతు రూపాయ లను వెంటనే చెల్లించాలన్నారు. వేలం కాలపరిమితి జూలై 1 నుండి 31 మార్చి 2025 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.

మండలంలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య సిబ్బంది అల్బెండజోల్ మాత్రలు గురువారం పంపిణీ చేశ ారు.బెజ్జంకి ఆరోగ్య కేంద్రం పరిధిలోని అయా గ్రామాల పాఠశాలల్లో సుమారు 5552 మంది విద్యార్థులకు 4411 మందికి,తోటపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలోని అయా గ్రామాల్లోని సుమారు 1524 మంది విద్యార్థులకు 1464 మందికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్టు వైద్యాధికారులు తెలిపారు.అనివార్య కారణాల వలన మాత్రలు పంపిణీ చేయని విద్యార్థులకు ఈ నెల 27న పంపిణీ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. ఎస్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కూతురు రాజిరెడ్డి



నవతెలంగాణ -నంగునూరు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్(ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కూతురు రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక ్యయ్యారు. ఈనెల 19, 20 తేదీలలో ఖమ్మం పట్టణ ంలో జరిగిన తృతీయ మహాసభలలో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నంగునూరు మండ లానికి చెందిన కూతురు రాజిరెడ్డి మూడ దశాబ్దాల కాలంగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్నారు. రాజిరెడ్డి ఎంపికపట్ల ఆ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కలకుంట్ల రంగాచారి, పైడిపల్లి అరుణ్ కుమార్, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు నన్నె అజయ్‌కుమార్‌లు హర్షం వ్యక్తం చేశ ారు. కాగా తన నియామ కానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీ కేంద్రంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



నవ తెలంగాణ - సిద్దిపేట

42 వార్డ్ లోని అంగన్వాడి కేంద్రాలలో, గాయత్రి హైస్కూల్‌లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 42 వార్డు కౌన్సిలర్ కాటం శోభ రఘురామ్ పాల్గొని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ మాత్ర లు తీసుకోవడం వలన ఆరోగ్యంతో పాటు, వారి ఎదుగు దలకు , రక్తహీనత లేకుండా సహాయపడుతుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మీ, అంగన్వాడి టీచర్స్ పుష్ప, కళ్యాణి, ఆశఅనురాధ, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

కారు ఢీకొని విద్యార్థి మృతి



నవతెలంగాణ-ములుగు

మండల కేంద్రంలోని ములుగు గ్రామానికి చెందిన తస్నీరు ఎల్లం ద్వితీయ కుమారుడు కాలేజీ వెళ్తున్న అని చెప్పి ఇంట్లో నుండి బయలు దేరగా మండల తహసిల్దార్ ఆఫీస్ దగ్గర రోడ్ క్రాస్ చేస్తుండగా కారు ఢీకొంది ఆర్‌విఎం ఆస్పత్రికి తరలిస్తుం డగా మార్గ మధ్యలో మృతి చెందాడు.

ఎన్‌టిఏను తక్షణమే రద్దు చేయాలి



- అవకతవకలు పై ఎన్‌టిఏ అధికారులపై విచారణ జరపాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లేశం

నవతెలంగాణ-మెదక్ టౌన్

జాతీయ పరీక్షలను నిర్వహి ంచడంలో ఎన్‌టిఏ విద్యా మంత్రిత్వ శాఖ యొక్క అత్యంత బాధ్యతా రాహిత్యాన్ని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లేశం అన్నారు. ఎన్‌టిఏ ప్రారంభం నుంచి మొత్తం విద్యా వ్యవస్థను అపహాస్యం చేస్తుందన్నారు. దేశంలో పరీక్షల నిర్వహణలో ఎన్‌టిఏ పూర్తిగా అసమర్థంగా ఉందని, నీట్‌లో పేపర్ లీక్, సీయటీయూ పరీక్షలో పొరపాట్లు ఇప్పుడు తాజాగా యూజీసి నెట్ 2024 పరీక్ష సమగ్రంగా నిర్వహించడంలో వైఫల్యం, ఎన్‌టిఏ బాధ్యతారాహిత్యానికి, దాని రాజీ ధోరణికి నిదర్శనమన్నారు. యూజీసి నెట్ రద్దు అనే నిర్ణయం ఇప్పటికే సెంట్రల్ యూనివర్సిటీల ప్రవేశ పరీక్ష సియూఈటి పొరపాట్లు, ఇటీవలి నీట్ పరీక్ష లీక్ దాని చుట్టూ కొనసాగుతున్న వివాదాల తర్వాత కూడా పరీక్ష రద్దు జరిగిందన్నారు. నిరంతర విద్యరంగంలో విభేదాల తీవ్రమవుతున్న నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ కనీసం నివారించే చర్యలు తీసుకోవడంలో విఫలం చెందిందన్నారు. అందుకే తక్షణమే విద్యాశాఖ మంత్రి బాధ్యతల నుంచి తప్పుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందని, విద్యారంగాన్ని, పరీక్షలను కేంద్రీకృతం చేసి ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌లను, సంస్థలను పెంచి, విద్యలో మతోన్మాదాన్ని పెంచే దృష్టితో ఎన్ఈపిలో భాగంగా ఎన్‌టిఏ సృష్టించడం వెనుక ఉన్న కుట్రను తిప్పికొట్టాలని, విద్యార్థులకు, ప్రజలకు సీపీఐ(ఎం) పార్టీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు కే. నర్సమ్మ బరిగే బస్వరాజ్, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, నాయకులు బాలమని, సత్యం, అజయ్ పాల్గొన్నారు.

హెడ్ కుక్ పోస్ట్ కోసం ధరఖాస్తు



నవతెలంగాణ -రాయపోల్

రాయ పోల్ మండల కేంద్రంలో కేజీబీ వీ పాఠశాలలో హెడ్ కుక్ పోస్టు ఖాళీగా ఉన్నది. అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోగలరని మండల విద్యాశాఖ అధికారి నర్సమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ రాయపోల్ కేజీబీవీ పాఠశాల హెడ్ కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి తాత్కాలిక ప్రతిపాది కన పనిచేసేందుకు స్థాని కులై న మహిళలు ఏడవ తరగతి చది విన వారై, 300 మందికి వంట చేయ గల సామర్థ్యం గల అనుభవం కలిగిన వారు అర్హులని తెలిపారు. ఈ పోస్టు గాను రాయపోల్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో ఈ నెల 21 తేదీ నుండి 25 వ తేదీలోపు ఉదయం 10:00 నుంచి సాయంత్రం 4:00 గంటల వర కు పాస్ ఫోటో ,ఆధార్ కార్డ్ మరియు అనుభవం గల ధ్రువీ కరణ పత్రాలు జతపరిచి కేజీబీవీ పాఠశాల యందు దరఖాస్తు చేసుకో గలరని పేర్కొన్నారు, తదనంతరం ఇంటర్వ్యూ, డెమో నిర్వహించి అభ్య ర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

అవినీతిపై విజిలెన్స్ ఎంక్వైరీ కోసం కోరుతాం



- సహకరించడం లేదని కమిషనర్‌పై ఆరోపణలు
- మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెడతాం
- ప్రెస్ మీట్ లో ప్రతిపక్ష కౌన్సిలర్లు

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో గత 20 సంవత్సరాల పాలనలో అభివృద్ధి చాటున జరిగిన అవినీతిపై విజిలెన్స్ ఎంక్వయిరీ కి కోరుతామని కాంగ్రెస్ కౌన్సిలర్లు సాకి బాల్ లక్ష్మీ ఆనంద్, ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి, రియాజ్, ఎంఐఎం కౌన్సిలర్ నసీర్‌లు తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువ జరిగిందని, జిల్లా కలెక్టర్, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి విజిలెన్స్ ఎంక్వయిరీని కోరుతామని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ భర్త రాజనర్సు పెత్తనం మున్సిపల్ ఆఫీసులో ఎందుకు ఉంటుందని, చైర్ పర్సన్‌ను ఏదైనా అడిగి తే ఆయన ఎందుకు సమాధానం చెపుతాడని అన్నారు. గత 20 సంవత్సరాలుగా వీరు చెప్పినట్టుగా కమిషనర్లు విన్నారని, వారి అవినీతి పనులకు ప్రస్తుత కమిషనర్ వినకపోవడంతోనే ఆమెను సమావేశంలో అధికారుల వైపున కూర్చోబెట్టడం సరికాదన్నారు. ఒక మహిళ చైర్ పర్సన్ అయి ఉండి మరో మహిళా అయినా కమిషనర్ ను అవమానించడం సిగ్గుచేటు అన్నారు. ఫైల్స్ ను ఇంటికి తీసుకొని రమ్మని అధికారులకు చెప్పడం ఎంతవరకు న్యాయమన్నారు. ప్రస్తుత కమిషనర్ కబ్జాలకు అనుకూలంగా లేనందున ఆమెను తొలగించాలని కొంత మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి చైర్‌పర్సన్ తీర్మానం చేయిస్తున్నారని, కమిషనర్ కు తాము అండగా ఉంటామని, కలెక్టర్, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకుపోయామని, మళ్లీ ఒకసారి వారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. గణపతి కుంటలో బఫర్ జోన్‌లో నిర్మాణం చేసిన రెండు ఇండ్లను గతంలో తొలగించారని, కానీ అదే బఫర్ జోన్‌లోనే ఉన్న వెంచర్‌ను ఎందుకు తొలగించడం లేదని, ఎర్ర చెరువులో మట్టి పోసి ఆక్రమిస్తుంటుంటే ఈ పాలకవర్గం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపల్ భవనాన్ని మాడ్ గేజ్ పెట్టి డబ్బు తెచ్చారని, ఆ డబ్బు ఏం చేశారని ప్రశ్నించారు. త్వరలోనే చైర్‌పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెడతామని అన్నారు. కోమటి చెరువు పై జరిగిన అభివృద్ధి అవినీతి, డబుల్ బెడ్ రూమ్ లకు కేటాయిస్తున్న నిధులపై, పట్టణంలో 270 కోట్లతో నిర్మించిన రోడ్లపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల సందర్శన

నవతెలంగాణ-కొమురవెల్లి

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ మండల కార్యదర్శి తాడూరి భరత్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. అనంతరంభరత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను పూ ర్తిస్థాయి లో భర్తీ చేయా లన్నారు. పూరిస్థాయిలో విద్యార్థు లకు పుస్తకాలు,దుస్తులను అందించాలని మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, దుస్తులు రాలేదని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఎంఈఓ అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరవింద సమేత ఢిల్లీ విక్రం పాల్గొన్నారు

పార్టీ సంక్షేమానికి కృషి చేసే వారికి అండగా ఉంటా

-ఎమ్మెల్యే మాణిక్యరావు



నవతెలంగాణ-జహీరాబాద్

పార్టీ సంక్షేమానికి కృషి చేసే వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు . గురువారం ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం జన్మదిన సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిమ్, మాజీ పట్టణ అధ్యక్షులు మోహిద్దీన్, సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్‌లు నామ రవి కిరణ్, అబ్దుల్లా, మాజీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్వర్ పాటిల్, వెంకట్ రెడ్డి, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, సత్యం ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ రథం వితరణ

సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల గ్రామానికి సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గ్రామంలో వైకుంఠ రథం లేకపోవడంతో సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకొని తన సొంత నిధుల నుంచి వైకుంఠ రథం, సీసీ కెమెరాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, తహశీల్దార్ గంగాభవాని, పంచాయతీ ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి, కార్యదర్శి ఈ.రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

బడి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు





నవతెలంగాణ- ఝరాసంగం

నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేసినట్లు మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి రమ్య పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఒక్కటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు 7023 మంది ఉండగా ఇప్పటి వరకు 5695 విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమం 27 వరకు కొనసాగుతుందన్నారు. ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తైబజార్ వేలం పాట 26కు వాయిదా

నవతెలంగాణ- జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ తైబజార్ వేలం పాట ఈ నెల 26కు వాయిదా పడినట్లు మున్సిపల్ కమిషనర్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్‌లోని త్రైబజార్, మేకల సంత, కలేబశాలకు ఈనెల 22న వేలం పాటలు నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటన చేశారు. ఎవరూ దరఖాస్తు చేసుకోకపోవడంతో వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. వేలం పాటలో దరఖాస్తు చేసుకోవాల్సిన వారు ఈ నెల 24 సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారు



నవ తెలంగాణ - సిద్దిపేట

దండకారణ్యంలో ఉన్న అపారమైన ఖనిజ సంపద, నిధి నిక్షేపాలను దోచుకెళ్లెందుకే, అడవికి, ఆదివాసులకు అండగా ఉన్న మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ కగార్ పేరుతో వందల మంది మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని సీపీఐ ఎంఎల్ (చంద్ర పుల్లారెడ్డి) పార్టీ సెక్రెటరీ మల్లేపల్లి ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణాలు వదిలిన కామ్రేడ్ ఎంవి ప్రసాద్, కామ్రేడ్ వసంతక్క, కామ్రేడ్ రాధక్కల వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ ఎంపీ ప్రసాద్ వసంతక్కల ఎదుగుదలను సహించలేని జనశక్తి నాయకుడు కూర రాజన్న నిరాయుదులైన వారిని ఎందుకు చంపాల్సి వచ్చిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దేశంలో ఉన్న అనేక వన సంపదలను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. మరోపక్క ఆర్ఎస్ఎస్, విహెచ్ ఈ సమావేశంలో సంపంగి పద్మక్క, లెనిన్, నర్సింలు, పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వెంటనే విడనాడాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో మెదక్ ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయం ఆఫీస్‌లో హరీష్‌కు డిమండ్స్‌తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కోశాధికారి నర్సమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు గత 8 నెలలుగా అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు ప్రజలకు ప్రత్యేక సేవలు అందిస్తున్నారని, అతి తక్కువ వేతనంతో ఆరుగాలం శ్రమిస్తున్నారని తక్కువ జీతం కూడా ఏడు నెలలుగా రాకపోవడంతో కార్మికుల కుటుంబాల పోషణకు ఇబ్బంది పడుతున్నారు. డ్వాక్రా గ్రూపులలో అప్పులు కట్టాలి, ఎనిమిది నెలల నుంచి డ్యూటీ చేసుకుంటూ ఏమి తినాలి, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం 2,3 నెలలు వేతనాలు పెండింగ్‌లో పెడితే కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసలు జీతాలు చెల్లించక పోవడం అన్యాయమన్నారు. మల్టి పర్పస్ పని విధానం రద్దు చేయాలనీ, ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం అయింది ఇప్పుడు గ్రామ పంచాయతీ కార్మికులు పని చేయకుండా ఉంటే జిల్లా మొత్తం చెత్తతో నిండితే, ఈగలు, దోమలు, రోగాలు ప్రభలితే ప్రభుత్వమే భాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేకపోతే పనులు ఆపేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బాలమని, సత్తయ్య, నాగరాజు, రాజు, మహేష్, ఎల్లం, ఇందిరా, సాయిలు, నర్సమ్మ, నర్సింలు, బాల్‌రెడ్డి, బాబు, ప్రభాకర్, మల్లేశం, శేఖర్, యాదయ్య, భిక్షపతి, రాములు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్య వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

విద్య వైద్య రంగాలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పెట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు. గురువారం పెద్ద శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని విధాల మౌలిక సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పూర్తిచేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాల తప్పిదాల వల్ల పలు పనులు ఎక్కడికక్కడే నిలిచి పోయాయిన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఉపాధి హామీ పథకంలో ఎన్నో రకాల పనులు చేసుకోవచ్చని, అధికారులు గ్రామాలలో గ్రామసభలు పెట్టి రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉన్న పనుల వివరాలను వివరించాలన్నారు. చివరి స్థాయిలో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి వాటిని వెంటనే పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి విద్యుత్ శాఖ అధికారులతో ఉపాధి హామీ పథకం అధికారులతో రివ్యూ సమావేశాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు. వర్షం పడిన ప్రతి సమయంలో ఆయా గ్రామాలలో విద్యుత్ ఉండడం లేదని పలువురు సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో చిన్న చిన్న పనులను పూర్తి చేసుకోవడానికి మండల పరిషత్ ఫండ్ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ఎంపీడీవోకు సూచించారు.



ఎంపీటీసీలను సన్మానించిన ఎమ్మెల్యే

ఐదు సంవత్సరాల సమయంలో చివరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పెద్ద శంకరంపేట మండల ఎంపీటీసీలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రజల మధ్యన ఉంటూనే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా తహశీల్దార్ గ్రేసీ బాయ్ పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ ఎంపీటీసీలు నాయకులు వీణ శుభాష్ గౌడ్, అనిత విట్టల్, రాజు నాయక్, సురేష్ గౌడ్, రాయిని మధు, సురేందర్ రెడ్డి, నారా గౌడ్ దాచ సంగమేశ్వర్ కుంట్ల రాములు ఆయా శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మిడిదొడ్డి పవన్

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



విద్యాసంస్థలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్న నారాయణఖేడ్ డివిజన్ మూడు గుంటల పరిధిలో ఉన్న బాలుర ఎస్టీ మినీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మేడం హాస్టల్ గ్రౌండ్ క్లీన్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గడ్డి పెరిగి విష పురుగులు వచ్చే అవకాశం ఉంటుందని దీంతో పిల్లలకు ప్రమాదం జరిగే పరిస్థితులు ఉన్నాయని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పవన్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మినీ గురుకులం సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రిన్సిపాల్ సిబ్బందిపై నమ్మకంతో పిల్లల్ని హాస్టల్లో అడ్మిషన్ చేస్తే వారేమో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ క్లీన్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. నాణ్యమైన భోజనం పెట్టడం లేదని గతంలో కూడా మా దృష్టికి వచ్చిందన్నారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉందని కొంతమంది విద్యార్థులు చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రిన్సిపాల్ వైఖరి మానుకొని పిల్లలకు మంచి వసతులు కల్పించాలన్నారు. పై అధికారులు హాస్టల్ సందర్శించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు సేవలు అందించడమే తమ లక్ష్యం

జీపీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు

శుక్లవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థిని విద్యార్థుల సంక్షేమానికి తమ సంస్థ కృషి చేస్తుందని జీపీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు శుక్లవర్ధన్ రెడ్డి తెలిపారు. జీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు కావలసిన పాఠ్యపుస్తకాలు, కంపాస్ బాక్సులు, పెన్నులను పంపిణీ చేయడం జరుగుతుందని జీపీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం పస్తాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో తమ సభ్యులతో కలిసి ఉర్దూ తెలుగు మీడియం విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను కంపాస్ బాక్సులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని విద్యాసంవత్సర ప్రారంభంలో కొనసాగించడం జరుగుతుందన్నారు. దీంతోపాటు పస్తాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మార్కులు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు కూడా ప్రదాన చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగులను నివారిద్దాం

మన పిల్లలను ఆరోగ్యంగా ఉంచుకుందాం

ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు



నవతెలంగాణ-జహీరాబాద్ : నులి పురుగులను నివారించి చిన్నారుల భవిష్యత్తును కాపాడుదామని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు నులిపురుగుల నివారణ గోలీలను వేసి అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్యరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ మందులు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్, ఝరాసంగం మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీమ్, మాజీ పట్టణ అధ్యక్షులు మోహిద్దీన్, సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్‌లు నామ రవి కిరణ్, అబ్దుల్లా, మాజీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, సత్యం ముదిరాజ్, వెంకట్ సాగర్, అధికారులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.